



# ప్రజా వాయిస్

PRAJA VOICE ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక: 60 | ఎడిటర్: మేనం శ్యామ్ | శుక్రవారం 18-09-2026 | పేజీలు: 10


## సిరా చుక్క

అసెంబ్లీ సాక్షిగా
ప్రజా సమస్యలు చర్చించని వైనం
కెసిఆర్ భూముల పైన చర్చ
రేవంత్ రెడ్డి భూముల పైన చర్చ
కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చర్చకు రావు
6 గ్యారంటీలు 420 హామీలు
ఎటుపోయాయి
జ్వరాలొచ్చి హాస్పటల్లో కిక్కిరిస్తే
కనీసం దానిపైన చర్చ లేదు
గురుకులాలలో ఫుడ్ పాయిజన్ అయి
విద్యార్థులు హాస్పిటల్లో పడతా ఉంటే
దానిపైన చర్చ లేదు
అన్ని పార్టీలు కలిసి ప్రజలను
మోసం చేస్తున్నాయి
తెలంగాణ సమాజమా
ఒక్కసారి అసెంబ్లీ వైపు చూడు
ఏం జరుగుతుందో తెలుస్తుంది
ఇంకా ఎప్పుడు మారుతాయి
మన రాజకీయలు

రాజు గంగపుత్ర
వర్ధన్నపేట



# చరిత్రను మరిచిపోం.. దగ్గరే ఆగిపోం..

# ఆధునిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

- ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన సీఎం
- సెప్టెంబర్ 17కు తెలంగాణ పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానం
- రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ
- 25.35 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి
- 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ప్రకటన

## సీఎం రేవంత్‌రెడ్డి



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి.. తెలంగాణ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన వారికి నివాళులర్పించారు. నిరంకుశ పాలనపై పోరాడిన యోధులకు తెలంగాణ పుట్టినిల్లు అని అన్నారు. తెలంగాణ నేల ఎప్పటికప్పుడు ప్రజాచైతన్యాన్ని రగిలించిందని పేర్కొన్నారు.

**సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం**

తెలంగాణ సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచస్థాయి గుర్తింపు సాధించినప్పటికీ.. అదే సమయంలో దోపిడీ, వెట్టిచాకిరీ, అణచివేతలు పెరిగాయని తెలిపారు. చివరి దశలో రజాకారుల దౌర్జన్యాలు మితిమీరిపోయాయని అన్నారు. 1948 సెప్టెంబర్ 17న సైనిక చర్యతో హైదరాబాద్ భారత్‌లో విలీనమైందని గుర్తుచేశారు.

# రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

- ఆస్తులపై విచారణకు సవాల్!
- సీఎం పదవికి రేవంత్ కళంకం తెస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్య
- కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్
- కేసీఆర్, రేవంత్ ఆస్తులపై న్యాయ మూర్తితో విచారణ జరిపించాలని సవాల్
- 22ఏపై సీఎం, మంత్రి ప్రకటనలు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపణ
- సస్పెన్షన్లు ఎత్తివేస్తే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొంటామని ప్రకటన



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. సీఎం పదవికి రేవంత్ కళంకం తెస్తున్నారని, అన్ని రంగాల్లో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించారు. ఇది 'సర్వభ్రష్ట ప్రభుత్వం' అంటూ మండిపడ్డారు. శిఖర సమానమైన కేసీఆర్‌పై సీఎం రేవంత్ నోరుపారేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి**

కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని గతంలో ఆరోపించి.. ఇప్పుడు 67 ఎకరాలు

మిగతా 2లో

## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై కిషన్‌రెడ్డి ఫైర్!

- రజాకార్లు మారణకాండ సృష్టించారని కిషన్‌రెడ్డి వ్యాఖ్య
- గత పాలకులు రజాకార్ల దాష్టీకాన్ని తొక్కిపెట్టారని ఆరోపణ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ చరిత్రను దాచిపెట్టాలని చూశాయని విమర్శ
- నిజాం మంచి వాడైతే ఉద్యమాలు, పోరాటాలు ఎందుకు వచ్చాయని ప్రశ్న
- ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెబుతారని వ్యాఖ్య

2



# ఫ్యూచర్ సిటీలో ఎస్‌బీఐ మెగా డేటా సెంటర్

- 10 ఎకరాల స్థలం కేటాయింపు!
- ఫ్యూచర్ సిటీలో సొంత మెగా డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న ఎస్‌బీఐ
- మీర్‌ఖాన్‌పేటలో 10 ఎకరాల భూమిని కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- తొలుత 8 ఎకరాలు ఇవ్వాలని భావించిన ప్రభుత్వం
- ఎస్‌బీఐ అభ్యర్థనతో 10 ఎకరాలకు పెంచిన భూకేటాయింపు
- అంతర్జాతీయ సాంకేతిక సంస్థలకు కేంద్రంగా మారుతున్న మీర్‌ఖాన్‌పేట




**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో మరో కీలక పెట్టుబడి అడుగు పడింది. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) ఫ్యూచర్ సిటీలో సొంత మెగా డేటా సెంటర్‌ను

మిగతా 2లో

## యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబు దారుణ హత్య

- నడిరోడ్డుపై కత్తులతో దాడి!
- ఆర్ఆర్ చౌరస్తా వద్ద కారులో వచ్చిన దుండగుల దాడి
- కత్తులతో విచక్షణారహితంగా దాడి అక్కడికక్కడే మృతి
- భార్య వైష్ణవి హత్య కేసులో నింది తుడిగా ఉన్న హరిబాబు
- ఇటీవలే బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చిన హరిబాబు
- పగతోనే హత్య జరిగి ఉండొచ్చని పోలీసుల ప్రాథమిక అనుమానం



## ఎమ్మెల్యే కారులో ఒక్కసారిగా మంటలు

- త్రుటిలో తప్పిన ప్రమాదం!
- డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ కారులో చెలరేగిన మంటలు
- పవర్‌బ్యాంక్ పేలడంతో కేబిన్‌లో వ్యాపించిన మంటలు
- అప్రమత్తమై కారులోంచి బయటకు దిగిన ఎమ్మెల్యే, సిబ్బంది
- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు.. ఎమ్మెల్యేకు ఎలాంటి గాయాలు కాలేదు
- మరో వాహనంలో మహబూబాబాద్ కలెక్టరేట్‌కు వెళ్లిన ఎమ్మెల్యే



2లో

## తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఓటర్ల నమోదుకు షెడ్యూల్!
- 2027 మార్చిలో ఖాళీ కానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు
- మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ స్థానాలకు ఎన్నికలు
- సెప్టెంబర్ 28 నుంచి ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ
- నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన




2లో

## బీఆర్ఎస్ నేతలు.. అలీబాబా అరడజను దొంగల్లా ఉన్నారు!

- సీఎం రేవంత్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ నేతల వద్ద అస్త్రాలు లేవన్న అద్దంకి దయాకర్
- సభకు వస్తే తమ బండారం బయట పడుతుందనే భయంతోనే దూరంగా ఉంటున్నారని ఆరోపణ
- గంటసేపు హోంమంత్రి పదవి ఇస్తే అందరినీ లోపల వేయిస్తానంటూ సంచలన వ్యాఖ్య
- భూదాన్, అసైన్డ్, దేవాలయ భూములను కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని ఆరోపణ
- కవిత ప్రశ్నలకు కేటీఆర్, హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్

2లో

# చరిత్రను మరిచిపోం.. దగ్గరే ఆగిపోం.. ఆధునిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి**

**ప్రజల హక్కుల పరిరక్షణే ప్రజాపాలన**

సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు. ప్రజాపాలన అంటే ప్రజల హక్కులను కాపాడటమని అన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

**రైతు సంక్షేమానికి భారీగా నిధులు**

తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని సీఎం తెలిపారు. రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేసి 25.35 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చామని చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. వ్యవసాయం, రైతు సంక్షేమానికి 32 నెలల్లో రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. 53 లక్షలకుపైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు.

**విద్య, ఉద్యోగాలపై ప్రత్యేక దృష్టి**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపామని సీఎం వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమగ్ర నివాస పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పూర్తి చేశామని.. యువత కోసం యంగ్ ఇండియా నైపుణ్యాల విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

**ఫ్యూచర్ సిటీతో తెలంగాణకు కొత్త దిశ**

రూ.38,595 కోట్లతో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని సీఎం తెలిపారు. 55 కిలోమీటర్ల పరిధిలో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టామని చెప్పారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్‌లో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026లో ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తామని తెలిపారు.

**2047 నాటికి**
**3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ**

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యమన్నారు. 'చరిత్రను మరిచిపోం.. చరిత్ర దగ్గరే ఆగిపోం. పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కసరత్తు ప్రారంభమైంది. 2027 మార్చిలో మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎన్నికల అధికారులు ప్రక్రియ ప్రారంభించారు.

**సెప్టెంబర్ 28 నుంచి దరఖాస్తులు**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు సెప్టెంబర్ 28 నుంచి ఫారం–18 దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. నవంబర్ 6 వరకు అర్హత కలిగిన పట్టభద్రుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు.

**నవంబర్ 25న ముసాయిదా జాబితా**

దరఖాస్తుల పరిశీలన అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. అభ్యంతరాలు, సవరణల ప్రక్రియ పూర్తయిన తర్వాత డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు.

**పాత ఓటర్లు కూడా మళ్లీ దరఖాస్తు**

ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన పాత ఓటర్లు కూడా ఈసారి కొత్తగా ఫారం–18 దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

# ఫ్యూచర్ సిటీలో ఎస్‌బీఐ మెగా డేటా సెంటర్

**మొదటి పేజీ తరువాయి**

ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఇందుకోసం రంగారెడ్డి జిల్లాలోని మీర్‌ఖాన్‌పేట పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం 10 ఎకరాల భూమిని కేటాయించింది.

**ఎస్‌బీఐ అభ్యర్థనతో**
**భూకేటాయింపు పెంపు**

డేటా సెంటర్ ఏర్పాటుకు తొలుత 8 ఎకరాల వరకు భూమి కేటాయించాలని ప్రభుత్వం భావించింది. అయితే ఎస్‌బీఐ అభ్యర్థన మేరకు భూకేటాయింపును 10 ఎకరాలకు పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ఫ్యూచర్ సిటీలో ఎస్‌బీఐ భారీ స్థాయిలో డేటా మౌలిక వసతులను అభివృద్ధి చేయనుంది.

**టెక్నాలజీ హబ్‌గా**
**మీర్‌ఖాన్‌పేట**

మీర్‌ఖాన్‌పేట పరిసర ప్రాంతం అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజాలకు కేంద్రంగా మారుతోంది. ఇప్పటికే ప్రముఖ సంస్థలు ఈ ప్రాంతంలో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకొస్తున్నాయి. దీంతో ఫ్యూచర్ సిటీ పరిధిలో డేటా కేంద్రాలు, సాంకేతిక మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

**ఇప్పటికే అమెజాన్**
**డేటా సెంటర్**

అమెజాన్ సంస్థ కూడా ఇదే ప్రాంతంలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ఏడాది జులైలో ఈ ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ చేసిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐ తాజా నిర్ణయంతో మీర్‌ఖాన్‌పేట ప్రాంతంలో భారీ డేటా మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.

# ఎమ్మెల్యే కారులో ఒక్కసారిగా మంటలు

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్ర నాయక్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన ఎమ్మెల్యే, సిబ్బంది వెంటనే వాహనం నుంచి బయటకు దిగడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎమ్మెల్యేకు ఎలాంటి గాయాలు కాలేదు. ఆయన డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

**చింతపల్లి వద్ద ఘటన**

ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించేందుకు రాంచంద్ర నాయక్ మహబూబాబాద్ కలెక్టరేట్‌కు బయలుదేరారు. చింతపల్లి వద్దకు చేరుకోగానే ఆయన ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పవర్‌బ్యాంక్ పేలడంతో కారు కేబిన్‌లో మంటలు వ్యాపించినట్లు సమాచారం.

**అప్రమత్తతతో తప్పిన ప్రమాదం**

కారులో మంటలు గుర్తించిన వెంటనే ఎమ్మెల్యే, ఆయన సిబ్బంది అప్రమత్తమై వాహనం నుంచి బయటకు దిగారు. దీంతో ప్రమాదం పెద్దదిగా మారకుండా నివారించగలిగారు. అయితే డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స అందించినట్లు సమాచారం.

**మరో వాహనంలో కలెక్టరేట్‌కు**

ప్రమాదం అనంతరం ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ మరో వాహనంలో మహబూబాబాద్ కలెక్టరేట్‌కు బయలుదేరారు. ఎమ్మెల్యే కారులో మంటలు చెలరేగిన విషయం సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో ఆయన అభిమానులు, నియోజకవర్గ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడినట్లు తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబు దారుణ హత్య

**ప్రజా వాయిస్, డెస్క్ బ్యూరో:** యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబు దారుణ హత్యకు గురయ్యాడు. ఆర్‌ఆర్ చౌరస్తా వద్ద కారులో వచ్చిన గుర్తుతెలియని దుండగులు హరిబాబుపై కత్తులతో దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**భార్య హత్య కేసులో**
**నిందితుడు**

జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన ప్రముఖ యూట్యూబర్ వైష్ణవి గర్భవతిగా ఉన్న సమయంలో.. అదనపు కట్నం కోసం ఆమె భర్త హరిబాబు కత్తితో పొడిచి హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు హరిబాబును అరెస్ట్ చేసి జైలుకు పంపించారు.

**బెయిల్‌పై బయటకు**
**వచ్చిన వెంటనే హత్య**

వైష్ణవి హత్య కేసులో నిందితుడిగా ఉన్న హరిబాబు ఇటీవలే కోర్టు నుంచి బెయిల్ పొందాడు. జైలు నుంచి బయటకు వచ్చిన కొద్దికాలానికే ఆర్‌ఆర్ చౌరస్తా వద్ద గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై కత్తులతో దాడి చేసి హత్య చేశారు.

**పగతోనే హత్య జరిగిందా?**

వైష్ణవి హత్యకు ప్రతీకారంగానే హరిబాబును హత్య చేసి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. వైష్ణవి కుటుంబ సభ్యులు లేదా బంధువుల ప్రమేయం ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

**సీసీటీవీ ఆధారంగా గాలింపు**

ఘటనాస్థలంలోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# కేటీఆర్ పీఆర్‌ఓ మహేష్‌పై కేసు

- పోలీసులతో వాగ్వాదం ఆరోపణలు!
- బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో మహేష్‌పై కేసు నమోదు
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్తున్న బీఆర్‌ఎస్ నేతలను అడ్డుకున్న పోలీసులు
- బొల్లారం చెక్‌పోస్ట్ వద్ద ఏసీపీతో వాగ్వాదం జరిగినట్లు ఆరోపణ
- పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని కేసు నమోదు
- భారతీయ న్యాయ సంహితలోని 132, 223 సెక్షన్ల కింద కేసు



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఆర్‌ఓ మహేష్‌పై బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నెల 8న ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్తున్న బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**చెక్‌పోస్ట్ వద్ద వాగ్వాదం**

ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద అప్పటికే ఉద్రిక్త పరిస్థితులు ఉండటంతో బీఆర్‌ఎస్ నేతలను అక్కడికి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. ఈ క్రమంలో బొల్లారం చెక్‌పోస్ట్ వద్ద బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తితో కేటీఆర్ పీఆర్‌ఓ మహేష్ వాగ్వాదానికి దిగినట్లు పోలీసులు పేర్కొన్నారు.

**విధులకు ఆటంకం కలిగించారని ఆరోపణ**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు విధించిన ఆంక్షలను పట్టించుకోకుండా మహేష్ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారని పోలీసులు ఆరోపించారు. ఏసీపీని దూషించడంతో పాటు కేకలు వేస్తూ పోలీసుల విధులకు ఆటంకం కలిగించినట్లు కేసులో పేర్కొన్నారు.

**రెండు సెక్షన్ల కింద కేసు**

ఈ ఘటనకు సంబంధించి మహేష్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 132, 223 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌పై కిషన్‌రెడ్డి ఫైర్!

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**రజాకార్ల దాష్టీకాన్ని తొక్కిపెట్టారు**

తెలంగాణలో రజాకార్లు మారణకాండ సృష్టించారని కిషన్‌రెడ్డి అన్నారు. గత పాలకులు రజాకార్ల దాష్టీకాన్ని తొక్కిపెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ చరిత్రను దాచిపెట్టాలని చూశాయని విమర్శించారు. మజ్లిస్‌కు భయపడి తెలంగాణ చరిత్రను మరుగునపెట్టారని ఆయన ఆరోపించారు.

**రేవంత్‌పై కిషన్‌రెడ్డి విమర్శలు**

అసెంబ్లీలో నిజాం పాలకులను సీఎం రేవంత్‌రెడ్డి పొగిడారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. నిజాం పాలన మంచిదైతే ఉద్యమాలు, పోరాటాలు ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. నిజాం మంచివాడైతే ఆపరేషన్ పోలో ఎందుకు నిర్వహించాల్సి వచ్చిందని నిలదీశారు.

**బండి సంజయ్ కూడా తీవ్ర వ్యాఖ్యలు**

నిజాం మంచివాడని కొందరు పొగుడుతున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. నిజాం మంచివాడైతే నాడు ఎందుకు పోరాటం చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. తెలంగాణ అమరవీరుల చరిత్రను దాచిపెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ తెలంగాణ చరిత్రను కనుమరుగు చేశాయని బండి సంజయ్ విమర్శించారు.

# అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల ప్రాణాలకు ముప్పు!

- మొరంపల్లి బంజర వంతెనపై మృత్యువు ముప్పు
- గుంతలు పడి తేలిన ఇనుప రాడ్లు.. రాత్రివేళ ప్రయాణమంటేనే భయం





**ప్రజా వాయిస్, కొత్తగూడెం:** కొత్తగూడెం–భద్రాచలం ప్రధాన రహదారిపై మొరంపల్లి బంజర వద్ద సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి, ఇనుప రాడ్లు బయటకు రావడంతో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. వంతెన దుస్థితి అధికారుల కళ్లకు కనిపించడం లేదా? అనే ప్రశ్న స్థానికుల నుంచి వినిపిస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు, బయటకు వచ్చిన ఇనుప రాడ్లు వాహనదారులకు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ఇనుప రాడ్లు వాహనాల టైర్లకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారుల్లో స్పందన లేకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్రాష్ట్ర రాకపోకలకు కీలకమైన ఈ ప్రధాన రహదారిపై వంతెన ఇంతటి ప్రమాదకర స్థితిలో ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే. బ్రహ్మచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాలంగి హరికృష్ణ తదితరులు వంతెనను పరిశీలించారు. జిల్లా కలెక్టర్, జాతీయ రహదారుల అధికారులు తక్షణమే స్పందించి వంతెనను పరిశీలించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. "ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన వంతెనపై ఇకనైనా అధికారులు దృష్టి సారించాలి. మరమ్మతులు చేపట్టకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రహదారి దిగ్బంధనానికి దిగుతాం" అని నాయకులు హెచ్చరించారు.

# రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

**మొదటి పేజీ తరువాయి**



ఉన్నాయని చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద పదవిలోకి వచ్చినా రేవంత్ తీరు మారలేదని విమర్శించారు.

**ఆస్తులపై విచారణకు సవాల్**

కేసీఆర్ పుట్టినప్పుడు ఇల్లు రెండు ఎకరాల్లో ఉండేదని, తమ తాతకు వందల ఎకరాల భూమి ఉండేదని కేటీఆర్ పేర్కొన్నారు. తాను అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించుకున్నానని తెలిపారు. తనపై, కేసీఆర్‌పై చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో.. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ ఈ సవాల్‌ను స్వీకరించాలని, తాము ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు.

**22ఏపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్**

22ఏ అంశంపై మంత్రి, సీఎం ప్రకటనలు పరస్పరం విరుద్ధంగా ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. సీఎం ఇల్లు నిషేధిత జాబితాలో ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన చట్టాలు ఏమైనా ఉన్నాయా అని నిలదీశారు. బీఆర్‌ఎస్ నేతలపై సీఎం ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని ప్రతి పథకంలోనూ కుంభకోణం ఉందని కేటీఆర్ ఆరోపించారు.

**సస్పెన్షన్లు ఎత్తివేస్తే సభకు వస్తాం**

బీఆర్‌ఎస్ సభ్యులపై విధించిన సస్పెన్షన్లు ఎత్తివేస్తే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొంటామని కేటీఆర్ తెలిపారు. తాము ఎవరికీ భయపడి సభకు దూరంగా ఉండటం లేదని, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రభుత్వానికి దమ్ముంటే అసెంబ్లీ సమావేశాలను నెల రోజుల పాటు నిర్వహించాలని కేటీఆర్ సవాల్ చేశారు.

# బీఆర్‌ఎస్ నేతలు.. అలీబాబా అరడజను దొంగల్లా ఉన్నారు!



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** బీఆర్‌ఎస్ నేతలపై ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్‌ఎస్ నేతల తీరు 'అలీబాబా అరడజను దొంగలు'లా ఉందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు వారి వద్ద ఎలాంటి అస్త్రాలు లేవని అన్నారు. సభకు వస్తే ఎక్కడ తమ బండారం బయటపడుతుందోననే భయంతోనే వారు సభకు రావడం లేదని ఆరోపించారు.

**గంటసేపు హోంమంత్రి పదవి ఇస్తే చాలు**

తమ ముఖ్యమంత్రి 'పోనీలే' అని ఊరుకుంటున్నారని.. తనకు ఒక్క గంటసేపు హోంమంత్రి పదవి ఇస్తే తన తడాఖా చూపిస్తానని దయాకర్ అన్నారు. గంట వ్యవధిలోనే అందరినీ లోపల వేయిస్తానంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ అంటేనే 'బూతుల రాష్ట్ర సమితి' అని ఎద్దేవా చేశారు

**భూములపై కల్వకుంట్ల కుటుంబంపై ఆరోపణలు**

కల్వకుంట్ల కుటుంబం నిజంగా భూస్వామి వర్గానికి చెందినదే అయితే హైదరాబాద్‌లో సరైన ఇల్లు ఎందుకు నిర్మించుకోలేదని దయాకర్ ప్రశ్నించారు. భూదాన్, అసైన్డ్, దేవాలయ భూములను కల్వకుంట్ల కుటుంబం అడ్డంగా దోచుకుందని ఆరోపించారు.

**కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పాలి**

కవిత లేవనెత్తుతున్న ప్రశ్నలకు బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సమాధానం చెప్పాలని అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ నేతలు ప్రజా సమస్యలపై సభలో చర్చించకుండా బయట విమర్శలకు పరిమితమవుతున్నారని ఆయన ఆరోపించారు.

# జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కస్తాల నాగయ్య అస్తమయం

- కబడ్డీ మైదానం మూగబోయింది
- పోరాట యోధుని శకం ముగిసింది!



**ప్రజా వాయిస్, హుజూర్‌నగర్**, సెప్టెంబర్ 17 జాతీయ స్థాయిలో కబడ్డీ క్రీడాకారుడిగా గుర్తింపు పొంది,కబడ్డీ నాగయ్యగా పేరుగాంచిన హుజూర్ నగర్‌కు చెందిన కస్తాల నాగయ్య అనారోగ్యంతో కన్నుమూశారు. కబడ్డీపై మక్కువతో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రతిభ, పట్టుదల, పోరాట స్ఫూర్తితో జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందా రు. ఆయన మృతి వార్త హుజూర్‌నగర్‌తో పాటు సూర్యాపేట జిల్లా క్రీడాభిమానులను తీవ్ర విషాదంలో ముంచింది.నాగయ్య మృతి కబడ్డీ రంగంతో పాటు హుజూర్‌నగర్ క్రీడారంగానికి తీరని లోటని క్రీడాభిమానులు పేర్కొన్నారు. ఆయనతో అనుబంధం ఉన్న క్రీడాకారులు, స్నేహితులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. 'కబడ్డీ నాగయ్య'గా ఆయన మిగిల్చిన క్రీడా జ్ఞాపకాలు, స్ఫూర్తి అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

# మైనర్‌పై అత్యాచారం.. నిందితుడికి యావజ్జీవం

- గతంలో ఇదే బాలికపై అత్యాచారం కేసులో 51 ఏళ్ల జైలు శిక్ష.
- బెయిల్ పై బయటకు వచ్చి మళ్లీ అపహరించి అత్యాచారం
- దర్యాప్తు అధికారులకు అభినందనలు తెలిపిన ఎస్పి శరత్ చంద్ర పవార్..



ప్రజా వాయిస్ / నల్గొండ క్రైమ్: మైనర్ బాలికను అపహరించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన నిందితుడు తిప్పర్తి మండలానికి చెందిన షేక్ మహమ్మద్ ఖయ్యూంకు నల్గొండ అత్యాచారం, పోక్సో కేసుల ఫాస్ట్‌ట్రాక్ కోర్టు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. గతంలో ఇదే బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి కోర్టు 51 ఏళ్ల జైలు శిక్ష విధించగా, బెయిల్‌పై బయటకు వచ్చిన అనంతరం మళ్లీ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై నల్గొండ II టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో IPC 366, POCSO Act 5(j)(ii) r/w 6, SC/ST (POA) Act 3(2)(v) కింద నేరం రుజువు కావడంతో కోర్టు IPC 366 కింద 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా, POCSO Act కింద 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా, SC/ST (POA) Act కింద యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా విధించింది. అన్ని శిక్షలు ఏకకాలంలో అమలులో ఉంటాయని కోర్టు ఆదేశించింది. నిందితుడికి కఠిన శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది, లైజన్ అధికారులు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్‌ను ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.



# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఆదర్శనీయం

- చదువుకు చేయూత.. ప్రతిభకు ప్రోత్సాహం

**సూర్యాపేట ఎస్పీ నరసింహా** ప్రజా వాయిస్, హుజూర్‌నగర్, సెప్టెంబర్ 17పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండలం లింగగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బురకల సత్యనారాయణ తన తండ్రి రాములు జ్ఞాపకార్థం నిర్మించిన కళావేదికను ఎస్పీ ప్రారంభించారు.పాఠశాలకు 100 కుర్చీలు అందించడంతో పాటు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ఏటా రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5 వేల బహుమతులు అందించడం ఆదర్శనీయమని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి పి.సందీప్, రిటైర్డ్ ఐపీఎస్ లక్ష్మీ నాయక్, వైస్‌చాన్స్‌లర్ బెల్లంకొండ రాజశేఖర్, పోలీసులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధికార మార్పిడి జరిగితే చరిత్రను తుడిచేస్తారా?

- రామగుండం బల్దియాలో వికృత క్రీడ!
- మున్సిపల్ కమిషనర్ సమక్షంలోనే మహిళా నేత ఆత్మగౌరవానికి భంగమా
- కలెక్టర్ ముంగిట తేల్చుకుంటామన్న ప్రతిపక్షం
- కమిషనర్ నిష్పక్షపాత పాలనపై వెల్లువెత్తుతున్న అనుమానాలు.





**ప్రజా వాయిస్ గోదావరిఖని** అధికార మార్పిడి జరగవచ్చు.. ప్రభుత్వాలు మారవచ్చు.. కానీ ప్రజా నిధులతో చేపట్టిన అభివృద్ధి చిహ్నాలను, చరిత్రను తుడిచేసే సంస్కృతి ఏ రకమైన రాజకీయమని రామగుండం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్‌లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని అర్ధరాత్రికి ధ్వంసం చేయడం తీవ్ర దుమారాన్ని రేపుతోంది.

## ముందస్తు వ్యూహంతోనే నేలమట్టం!

ఈ కూల్చివేత వెనుక పక్కా ప్రణాళిక ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శిలాఫలకాన్ని నేరుగా కూల్చకుండా, మొదటి దశలో కింది భాగంలో పునాదికి పగుళ్లు వచ్చేలా దెబ్బతీశారు. అనంతరం మున్సిపల్ సిబ్బందిని పెట్టి గడ్డపారలు, పారలతో దాన్ని ముక్కలు ముక్కలుగా ధ్వంసం చేసి పక్కన పడేసినట్లు స్థానికులు మండిపడుతున్నారు. మాజీ మంత్రులు కెటిఆర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల పేర్లతో ఉన్న ఈ శిలాఫలకాన్ని రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే కూల్చేశారని బిఆర్ఎస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

## ఒక మహిళగా మరో మహిళకు ఇచ్చే గౌరవం ఇదేనా?

ఒక మహిళా అధికారి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతల్లో ఉన్న సమయంలో, మరొక మహిళా మాజీ ప్రజాప్రతినిధి పేరున్న శిలాఫలకాన్ని దొంగచాటుగా తొలగించడం ఆమె ఆత్మగౌరవానికి భంగం కలిగించడమేనని మాజీ కార్పొరేటర్ పొద్దు రజిత రవీందర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి చిహ్నాలను కూల్చే సంస్కృతి సరికాదు. ఒక మహిళా అధికారి పరిధిలో మరొక మహిళా ప్రజాప్రతినిధి గౌరవాన్ని దెబ్బతీస్తుంటే యంత్రాంగం ఏం చేస్తోంది? ఈ శిలాఫలకం తొలగింపునకు మున్సిపల్ కమిషనరే నేరుగా సమాధానం చెప్పాలి.

## రామగుండం బల్దియాలో అసలేం జరుగుతోంది?

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజురోజుకూ పాలనా యంత్రాంగం వివాదాస్పదంగా మారుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ప్రతిపక్షాల నుంచే కాకుండా, నిన్న స్వయంగా అధికార పార్టీ కార్పొరేటర్లే మున్సిపాలిటీ కమిషనర్ ఆఫీస్ ముందట ధర్నాకు దిగడం ఇక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. అధికారుల తీరుపై అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు ఇద్దరూ తీవ్ర అసంతృప్తితో ఉండడం, నిర్ణయాల్లో సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. రాజకీయ కక్షసాధింపుతో జరిగిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన మున్సిపల్ సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ధ్వంసం చేసిన స్థానంలోనే వెంటనే శిలాఫలకాన్ని పునరుద్ధరించి మహిళా ప్రజాప్రతినిధి గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బల్దియా ఎదుట ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని హెచ్చరించారు.

# కనబడని భువనగిరి ఎంపీ

- ఎన్నికల ఆర్భాటాలే తప్ప ప్రజా సమస్యలు పట్టవా..?
- ఓట్లొస్తే ఓకే... సమస్యలొస్తే విదేశీ విహారాలా..?
- సంస్థాన్ నారాయణపురంలో నాడు ఎంపీ
- నేడు ఎంపీ నో ఎంట్రీ.. సీపీఐ జిల్లా నేత చిలువేరు అంజయ్య ఆగ్రహం





**ప్రజావాయిస్ / సంస్థాన్ నారాయణపురం** నాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. నేడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అంటూ సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి సభ్యుడు చిలువేరు అంజన్న ప్రజాప్రతినిధుల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, కనీసం నియోజకవర్గాన్ని కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీగా గెలిచిన నాటి నుండి ఒక్కనాడైనా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలానికి వచ్చిన సందర్భాలు లేవని విమర్శించారు. కేవలం హంగులు, ఆర్భాటాలు ప్రదర్శించడం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఎలాంటి పట్టింపు లేదన్నారు. ఎన్నికల సమయంలో డబ్బులు వెదజల్లి ఓట్లు కొనుక్కొని గెలిచాక విదేశీ పర్యటనలు చేస్తూ కాలం గడుపుతున్నారే తప్ప, తన పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలను సందర్శించడానికి సమయం కేటాయించకపోవడం విచారకరమన్నారు. గతంలో ఎంపీగా పనిచేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ మండలాన్ని విస్మరించారని, ఇప్పటికైనా ప్రస్తుత ఎంపీ స్పందించి వెంటనే మండల పర్యటనకు వచ్చి స్థానిక సమస్యలు ఉన్న రాచకొండ రిజర్వాయర్‌కు అనుమతులిచ్చి, శివన్నగూడెం పనులు వెంటనే ప్రారంభించాలి..గట్టుప్పల్-భువనగిరి రోడ్డు నిర్మించి. గుట్ట, ఎయిమ్స్ ఆసుపత్రులకు గంటకో బస్సు నడపాలన్నారు. నారాయణపురంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి,ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా పెంచాలి.255 సర్వే నంబర్ భూముల్లో బెటాలియన్ నిర్ణయం ఉపసంహరించి, రైతులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.లేని యెడల సమస్యలు పరిష్కరించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# ప్రకృతినే నిందిస్తే పరిష్కారం దొరకదు

- ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై రైతు దృష్టి సారించాలి
- మనకంటే ముందు తరం ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా వ్యవసాయంతో కుటుంబాలను నిలబెట్టింది
- వ్యవసాయంలో మార్పు తప్పనిసరి అవసరం
- రైతన్న ఆలోచించాల్సిన సమయమిది

**ప్రజావాయిస్/వికారాబాద్ జిల్లా బ్యూరో:**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టిపంటలు ఎండుతున్నాయి.. రైతన్న ఆందోళన చెందుతున్నాడు. అధిక వర్షాలు, అల్ప వర్షాలు వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్న వేళ ప్రకృతిని, ప్రభుత్వాన్ని మాత్రమే నిందించకుండా రైతుగా మనం ఏం చేయగలమో ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ఉపాధి హామీ ద్వారా ఫార్మ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, నీటి సంరక్షణ పనులు చేపట్టామా? తోట పంటలు, చెట్ల పెంపకం, తీగజాతి పంటలతో పాటు పాడి, మేకలు, కోళ్లు వంటి అనుబంధ వ్యవసాయంపై దృష్టి పెట్టామా? ప్రభుత్వం అందించే సబ్సిడీ పరికరాలు, పెట్టుబడి సహాయం, పంట బీమా, రైతు బీమా వంటి పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నామా?మనకంటే ముందు తరం ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా వ్యవసాయంతో కుటుంబాలను నిలబెట్టింది. ఈ తరంలోనూ ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ, అనుబంధ వ్యవసాయం, శాస్త్రీయ సాగు వైపు అడుగులు వేయాలి.రైతుల సమస్యలకు ప్రకృతి, సాగు వ్యయం, మార్కెట్ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు వంటి అనేక కారణాలున్నాయి. అయితే పరిష్కారం కోసం ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించడంతో పాటు రైతు కూడా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉంది.పంటలు ఎండుతున్నాయనే ఆవేదనతో పాటు.. ఇకపై పంటలు ఎండిపోకుండా ఏం చేయాలనే ఆలోచన కూడా రావాలన్నదే ఈనాటి ఈకథనం ముఖ్య ఉద్దేశం.

# అస్తవ్యస్తంగా ఇంకుడు గుంట!!

- గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భాగంగా నిర్మాణం
- ముంపు ప్రాంతంలోనే ఇంకుడు గుంట ఏర్పాటు ఎందుకు?
- ప్రజాధనం ఖర్చు చేసి.. ప్రయోజనం లేని నిర్మాణమా?
- పర్యవేక్షణను గాలికి వదిలేసిన మండల అధికారులు



**బూర్గంపాడు ప్రజా వాయిస్** ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, నీటి సంరక్షణకు ఉపయోగపడే పనులను చేపట్టేందుకు ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ అభివృద్ధి పనులను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే బూర్గంపాడు పరిధిలో ముంపు ప్రాంతం లో ఇంకుడు గుంట నిర్మాణం చేపట్టడం జరిగింది.అయితే ఈ నిర్మాణం ప్రస్తుతం పలు ప్రశ్నలకు తావిస్తోంది.సుమారు రూ.90 వేల వ్యయంతో నిర్మించి ఈ ఇంకుడు గుంటను ముంపు ప్రాంతంలోనే ఏర్పాటు చేయడం ఏమిటని గ్రామస్తులు విమర్శలు చేస్తున్నారు.

## ముంపు ప్రాంతం లో ఇంకుడు గుంట...

గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు ప్రజలకు ఉపయోగపడేలా, గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా ఉండాల్సి ఉంటుంది. నీటి సంరక్షణ కోసం నిర్మించే ఇంకుడు గుంట కూడా భూగర్భ జలాల పెంపునకు దోహదపడే విధంగా ఉండాలి.కానీ ముంపునకు గురయ్యే ప్రాంతంలోనే ఇంకుడు గుంట నిర్మిస్తే, ఉపాధి హామీ పథకం లక్ష్యం ఎంత వరకు నెరవేరుతుందనే సందేహాలు ప్రస్తుతం గ్రామస్తులో నెలకొన్నాయి.ప్రజాధనంతో చేపట్టిన ఈ నిర్మాణం ద్వారా ఆశించిన ప్రయోజనం లభిస్తుందా? లేక కేవలం పనిని పూర్తి చేసినట్లుగా అధికారులు రికార్డుల్లో చూపించడానికే పరిమితమైందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మరోవైపు వర్షాకాలం వస్తే మొదటిగా ముంపుకు గురయ్యే ప్రాంతం లో రూ.90 వేల ప్రజాధనం వెచ్చించి నిర్మాణం పనుల ఎలా చేపట్టారు..?అంటూ ఇలా అనేక సందేహాలు సామాన్య ప్రజల చర్చించుకుంటున్నారు.

## పర్యవేక్షణ గాలికి వదిలేసిన అధికారులు...


ఇంకుడు గుంట నిర్మాణం చేపట్టిన అనంతరం ఆగస్టు నెలలో వచ్చిన వరదల కారణంగా ఈ ఇంకుడు గుంట పూర్తిగా నీట మునగడంతో,అందులో ఉన్న సామాగ్రి మొత్తం చల్లాచెదురుగా పడి నెల రోజులు గడుస్తున్న గాని స్థానిక మండల అధికారులు పర్యవేక్షణను గాలికి వదిలేసారంటు స్థానికులు విమర్శిస్తున్నారు.ఈ విషయంలో జిల్లా అధికారిని(డిపిఓ) జోక్యం చేసుకోని విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# సంగారెడ్డి మెడికల్ కళాశాలకు బిగ్ ప్లాన్

- దేశంలోనే అగ్రస్థానమే లక్ష్యం
- రెండేళ్లలో సమగ్ర అభివృద్ధి
- రూ.1.50 కోట్లతో క్రీడా వసతులు ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ప్రజా వాయిస్, సంగారెడ్డి:** రాబోయే రెండేళ్లలో సంగారెడ్డి మెడికల్ కళాశాలను వైద్య విద్య, వైద్య సేవలు, మౌలిక వసతుల పరంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచేలా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి మెడికల్ కళాశాల ప్రాంగణంలో హెటిరో ఫౌండేషన్ సౌజన్యంతో రూ.1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్, క్రికెట్, కబడ్డీ కోర్టులు, ఓపెన్ క్రికెట్ గ్రౌండ్‌ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పారితోష్ పంకజ్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు.విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని మంత్రి అన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. వైద్య విద్యార్థులు చదువులో మంచి ర్యాంకులు సాధించడంతో పాటు సమాజ సేవలోనూ ముందుండాలని సూచించారు. తెలంగాణలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన వైద్య సదుపాయాలతో ఆసుపత్రుల నిర్మాణం చేపడుతోందన్నారు. సుమారు రూ.500 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.వైద్య విద్య పూర్తయిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వాలు, నాయకత్వాలు శాశ్వతం కావని, ప్రజలకు నిరంతరం సేవలందించేలా వ్యవస్థలను బలోపేతం చేయడమే ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు మంత్రి పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. CSR నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 700 మంది రోగులకు నెలకు ఒక కిట్ చొప్పున ఆరు నెలల పాటు ఉచితంగా పోషకాహార కిట్లు అందించినట్లు తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, ఇతర సంస్థల సహకారం అవసరమన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య, అదనపు కలెక్టర్ పాండు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశరావు, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, ఫౌండేషన్ ప్రతినిధి సుధాకర్, వైద్య విద్యార్థులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పదేండ్లలో గిరిజన సంక్షేమానికి కృషి చేసింది కేసీఆరే

- కాంగ్రెస్ వి మాటలు తప్ప మూడేళ్లలో చేసిందేమీ లేదు
- ఎస్టీ డిక్లరేషన్ అమలు కావాలంటే చైతన్యం రావాలే
- మానీఫెస్టో రాసి సబ్బండ వర్గాలను మోసం చేసిన ఘనుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**ప్రజా వాయిస్ మల్హార్** రావుసాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. మల్హార్ మండలం దుబ్బపేట గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ... కేసీఆర్ పాలనలోనే తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి పరిపాలనాధికారాలు గిరిజనుల చేతుల్లోనే పెట్టారని గుర్తుచేశారు. ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.13,412 కోట్లు కేటాయించడమే కాకుండా, ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గిరి వికాసం పథకం ద్వారా 19,698 మంది రైతులకు చెందిన 56,613 ఎకరాల భూమిని సాగులోకి తీసుకువచ్చారని, 8.23 లక్షల మంది రైతులకు రూ.7,350 కోట్లు అందించారని చెప్పారు. విదేశీ విద్య, కేసీఆర్ కిట్లు, గురుకులాలు, ఐఐటీ/నీట్ కోచింగ్‌లతో పాటు మేడారం, నాగోబా, సమ్మక్క–సారలమ్మ జాతరలకు ప్రాధాన్యతనిస్తూ ఆత్మగౌరవ భవనాలను నిర్మించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో గిరిజనులకు చేసిందేమీ లేదని విమర్శించారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. పోడు భూములకు పట్టాలు, కొత్త ట్రైబల్ కార్పొరేషన్లు, 5 ఐటీడీఏలు, పంచాయతీలకు రూ.25 లక్షల గ్రాంట్, విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరిపై గిరిజనులు చైతన్యవంతులై, సంత్ సేవాలాల్, కొమురం భీమ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

# మల్లంపల్లి'లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందేలా కృషి
- పరిశుభ్రమైన గ్రామమే ప్రగతికి బాట
- మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి
- చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి
- సర్పంచ్ ల్యాద శ్యాంరావు.




**ప్రజా వాయిస్ ములుగు జిల్లా;** మల్లంపల్లి మండలం, సెప్టెంబర్ 17:/మల్లంపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ల్యాద శ్యాంరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడమే ప్రజా పాలన లక్ష్యమని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు చేరాలి:**

అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా గ్రామ సిబ్బంది, వార్డు సభ్యులతో కలిసి కృషి చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. రేషన్ కార్డు ద్వారా నిత్యావసర సరుకులతో పాటు పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొన్నారు.

**స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత:**

గ్రామాభివృద్ధికి పరిశుభ్రత ఎంతో కీలకమని అన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ వాహనాలకు అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటాలి:**

మల్లంపల్లిని పచ్చదనంతో నింపేందుకు ప్రతి కుటుంబం ఒక మొక్క నాటి సంరక్షించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ప్రజలందరూ కలిసి కట్టుగా పనిచేస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. "మన గ్రామం–మన స్వచ్ఛత–మన ప్రగతి" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంకం సురేష్, కార్యదర్శి కుమారస్వామి, డాక్టర్ రవిబాబు, పొనుగంటి రవి, దేవేందర్ చారి, చిట్టిరెడ్డి రాంరెడ్డి, వార్డు సభ్యులు, సాంబయ్య, ల్యాద లక్ష్మణ్, చంద రామ్, అనిల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కావటి కుమార్, సంపత్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, రేషన్ డీలర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## రైతుల ప్రాణాలతో విద్యుత్ శాఖ చెలగాటం!

- చేతికందేలా వేలాడుతున్న త్రీ ఫేస్ విద్యుత్ తీగలు
- ప్రమాదం జరిగితేనే మేల్కొంటారా?
- బీఆర్ఎస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ శ్రీపతి నాగరాజు



**శామీర్ పేట్ / ప్రజా వాయిస్ :** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అద్రాస్‌పల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని సర్వే నంబర్ 64లో రంగా వెంకటేష్ గౌడ్ వ్యవసాయ క్షేత్రం వద్ద త్రీ ఫేస్ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ పనుల కోసం పొలాల్లోకి వెళ్లే రైతులు, ఈ విద్యుత్ తీగల కింద నుంచే రాకపోకలు సాగించాల్సి వస్తోందని, ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని శ్రీపతి నాగరాజు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై అద్రాస్‌పల్లి గ్రామ కంటెస్టెంట్ బీఆర్ఎస్ కౌన్సిలర్ శ్రీపతి నాగరాజు మాట్లాడుతూ.. "రైతుల ప్రాణాలకు ముప్పుగా మారిన విద్యుత్ తీగలను అధికారులు ఇప్పటికైనా పరిశీలించి వెంటనే సరిచేయాలి. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు.. ముందే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా? అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా వేలాడుతున్న త్రీ ఫేస్ విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి రైతులకు భద్రత కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజా వాయిస్ కథనానికి స్పందన

- ఎంపీడీవోకు మెమో
- పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదుపై జెడ్పీ సీఈవోకు విచారణ బాధ్యత


రెండు సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శి పై
కక్ష సాధింపు చర్యలు ఆత్మకూరు ఎంపీడీవో...!



**ప్రజా వాయిస్ – హనుమకొండ జిల్లా ప్రతినిధి:** ప్రజా వాయిస్ దినపత్రికలో ప్రచురితమైన కథనాలపై తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ స్పందించారు. ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి వివరణ కోరుతూ మెమో జారీ చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, గుడెప్పాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి బదిలీ అయిన క్రాంతికుమార్ తనపై ఎంపీడీవో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, జీతం విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆరోపిస్తూ హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ జెడ్పీ సీఈవోకు విచారణకు ఆదేశించినట్లు తెలిసింది.


**కారోబార్ను తొలగించిన ఆన్లైన్లో పేరు తొలగించకపోవడానికి కారణం..?**

గుడెప్పాడు గ్రామపంచాయతీలో కారోబార్‌గా పనిచేసిన మల్లారెడ్డిపై అవినీతి ఆరోపణలు రావడంతో తొలగింపు చేసినప్పటికీ, ఆన్‌లైన్‌లో ఆయన పేరు తొలగించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తొలగింపునకు గురైన కారోబార్‌ను తిరిగి విధుల్లోకి తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ తెలియాల్సి ఉంది.

**కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్న గ్రామస్తులు**

ఆత్మకూరు ఎంపీడీవో, గుడెప్పాడు కారోబార్ వ్యవహారాలపై హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పాలకవర్గం లేని సమయంలో గ్రామపంచాయతీలో సుమారు రూ.40 లక్షల నిధులు ఉన్నప్పటికీ, గ్రామ సిబ్బందికి జీతాల చెల్లింపులో జాప్యం జరిగిందని వారు ఆరోపించారు. సస్పెండ్ చేసిన కారోబార్ పేరును ఆన్‌లైన్ నుంచి తొలగించకపోవడంపై కూడా అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్ సేవలను గ్రామస్తులు కొనియాడుతూ, తమ సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న ప్రజా వాయిస్ దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వ్యవహారంలో అధికారుల విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.







## భీముని జలపాతానికి ఇక పర్యాటక కళ!

- ఏకో డెవలప్ మెంట్ కమిటీని స్థానిక గ్రామం నుంచే ఏర్పాటు చేయాలి
- అటవీ అధికారులకు వినతిపత్రం సమర్పించిన తాటివారి వేంపల్లి గ్రామస్థులు

**ప్రజా వాయిస్ – గూడూరు:** పచ్చని దట్టమైన అడవుల మధ్య ప్రకృతి అందాలకు నిలయంగా, ప్రసిద్ధ పర్యాటక క్షేత్రంగా వెలుగొందుతున్న భీముని పాదం జలపాతాన్ని మరింత అభివృద్ధి చేయాలని స్థానికులు కోరారు. గూడూరు అటవీ శాఖ రేంజ్ పరిధిలోని తాటివారి వేంపల్లి బీట్ కంపార్ట్‌మెంట్ నంబర్ 1027లో భీముని జలపాతం ఉన్నందున, దాని అభివృద్ధి కోసం ఏకో డెవలప్‌మెంట్ కమిటీని తాటివారి వేంపల్లి గ్రామ పంచాయతీ నుంచి అన్ని విధాలుగా అర్హత కలిగిన వారితో ఎంపిక చేయాలని కోరుతూ గూడూరు తహసీల్దార్, గూడూరు రేంజ్ అటవీ అధికారి (ఎఫ్ఆర్ఓ)కు వినతిపత్రం సమర్పించారు.జలపాతం అభివృద్ధితో పర్యాటకుల సంఖ్య పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులు కల్పించి, ప్రకృతి సౌందర్యాన్ని కాపాడుతూ భీముని జలపాతాన్ని మరింత అభివృద్ధి చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటి వసంత రమణయ్య, తాటి రుద్రవర్మ దొర, గ్రామ యూత్ అధ్యక్షులు, గుంజేడు ట్రస్ట్ బోర్డు డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోలం వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు బీరబోయిన తిరుమలేష్, మండల కమిటీ సభ్యురాలు జోగ సునీత, గ్రామ పెద్దలు రాసూరి సూరయ్య తదితరులు పాల్గొని వినతిపత్రం అందజేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


- వెయ్యి రోజుల పాలనలో సంక్షేమ పథకాల అమలు
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం విజయరమణ రావు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ తదితర పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి సన్నబియ్యం, 1,40,116 కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కింద 5,982 మంది లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం అందించామని, ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించామని వివరించారు.పెద్దపల్లి బస్ డిపో నిర్మాణానికి రూ.8.40 కోట్లు మంజూరయ్యాయని, రూ.82 కోట్లతో నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టామని విజయరమణ రావు తెలిపారు. జిల్లాలో సుమారు 141 కిలోమీటర్ల మేర 44 రహదారి పనులు చేపడుతున్నామని చెప్పారు. టీజీఐపాస్ ద్వారా 31 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చి 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామన్నారు. కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో జిల్లాలో పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పరిషత్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- 15 మందికి అస్వస్థత
- ప్రధానోపాధ్యాయుడు పరిస్థితి విషమం
- ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నుంచి తెచ్చిన మటన్ బిర్యానీ ప్రధాన కారణం
- ఆరోగ్యశాఖ మంత్రి సొంత నియోజకవర్గంలో ఘటన



**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి మండలం పెద్దలోడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయింది. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ల పరిస్థితి విషమంగా ఉండడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మిగతా విద్యార్థులకు సదాశిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. సాక్షాత్తు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నియోజక వర్గంలోని ఈ సంఘటన చోటు చేసుకోవడం పలు చర్చనీయ అంశం గా మారింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్దలోడి పాఠశాలల పిల్లలు మధ్యాహ్న భోజనం చేయకుండా అక్కడికి సమీపంలో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ లో మిగిలిన మటన్ బిర్యానీ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం సార్ పిల్లల కోసం తెచ్చినట్లు సమాచారం. అట్టి బిర్యానీని తిన్న విద్యార్థిని, విద్యార్థులు వాంతులు విరోచనాలు కడుపునొప్పితో బాధపడుతూ... ఆహారం వికటించి అవస్థకు గురి అయ్యారు. వెంటనే విద్యార్థిని విద్యార్థులను సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం పరిస్థితి విషమంగా ఉన్నందున సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం 108 తరలించారు. జరిగిన విషయాన్ని పరిసలకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటానా సదాశిపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ సంఘటనపై వైద్యశాఖ అధికారులు వెంటనే స్పందించే విద్యార్థులకు మెరుగైన సికస్ అందించాలని స్థానికులు డిమాండ్ చేశారు.



# మండుటెండలో విద్యార్థులు.. నీడలో అధికారులు!

- వికారాబాద్ కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై విమర్శలు
- కూర్చోవడానికి కుర్చీలు లేక వెనుక వరుసల్లో నిలబడిన విద్యార్థులు
- మండుటెండలోనే విద్యార్థుల నృత్య ప్రదర్శనలు
- విద్యార్థుల పట్లే ఇలాంటి నిర్లక్ష్యం ఎందుకని అందరి ప్రశ్న

**ప్రజావాయిస్/వికారాబాద్ బ్యూరో:** ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. గురువారం జరిగిన వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను తీసుకురాగా, వారికి అవసరమైన నీడ, కూర్చునే సదుపాయం వంటి కనీస ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపించాయి.వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులు చల్లని నీడలో కూర్చునేలా ఏర్పాట్లు చేయగా.. మరోవైపు విద్యార్థులు మాత్రం మండుతున్న ఎండలోనే కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన పరిస్థితి నెలకొంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు ఎండలోనే నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.అంతేకాకుండా కార్యక్రమానికి హాజరైన పలువురు విద్యార్థులకు కూర్చోవడానికి సరిపడా కుర్చీలు లేకపోవడంతో వెనుకవైపు నిలబడాల్సి వచ్చింది.విద్యార్థుల కోసం ముందస్తుగా తగినంత నీడ, తాగునీరు, కుర్చీలు, విశ్రాంతి ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు వాటిపై దృష్టి పెట్టలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజాపాలన దినోత్సవం పేరుతో నిర్వహించే కార్యక్రమంలో విద్యార్థుల పట్లే ఇలాంటి నిర్లక్ష్యం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. కార్యక్రమాల కోసం విద్యార్థులను పిలిపించే అధికారులు, వారి భద్రత మరియు సౌకర్యాల విషయంలో కూడా అదే స్థాయిలో శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులు, విద్యార్థుల తరపున పలువురు కోరుతున్నారు. అధికారుల స్పందన ఏమిటన్నది వేచి చూడాలి.



# ఆయుర్వేదంతో అనేక వ్యాధులకు ఉపశమనం

- జీవన్ శక్తి పవర్'పై అవగాహన సదస్సు

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన డాక్టర్ ఎస్.బి. దేవ్కర్ ముఖ్య వక్తగా పాల్గొని, 'జీవన్ శక్తి పవర్' ద్వారా 700కు పైగా వ్యాధులకు ఉపశమనం లభిస్తుందని వివరించారు. ఆయుర్వేదంలోని వివిధ చికిత్సా విధానాలు, ఆరోగ్య పరిరక్షణలో వాటి ప్రాధాన్యతపై సదస్సులో అవగాహన కల్పించారు. సదస్సుకు హాజరైన పలువురు వివరాలు ఆసక్తిగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్లు సంతోష్ తోగర్, ఉప్పరి నాగేష్ (మంచిర్యాల), నందిపేట రాజేష్, వడ్లూరి నరేష్ (ఆదిలాబాద్), కినాకే శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

- ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలి
- మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్
- 24 డివిజన్లలో వార్డు కమిటీలను ఏర్పాటు

**శామీర్ పేట / ప్రజా వాయిస్ :** మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన అధ్యక్షతన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, వార్డు కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని 24 డివిజన్లలో వార్డు కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తలను క్షేత్రస్థాయిలో సమన్వయం చేయాలని నిర్ణయించారు. ప్రతి వార్డు కమిటీ సభ్యుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఉచిత గ్యాస్, మహిళా సంక్షేమం, బీసీ, మైనార్టీ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సమావేశంలో నిర్ణయించారు. రాబోయే కాలంలో మున్సిపాలిటీలో అవసరమైన అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, కమిటీ ప్రధాన కార్యదర్శులు బండి జగన్నాథం, శశిధర్ రెడ్డి, బాలకృష్ణ, రవీందర్, ఉపాధ్యక్షులు బసవ రెడ్డి, వీరేశం గుప్తా, వీరారెడ్డి, ఎం.డి. జాఫర్, నర్సింగ్రావు గౌడ్, సెక్రటరీలు కీసర నరసింహులు, కాశమైన ప్రవీణ్, బుచ్చిరెడ్డి, భూపాల్ రెడ్డి, సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగేష్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మమ్మద్ యూసుఫ్, కోశాధికారి బుడ్డి సదానందం, ధమోదర్ రెడ్డి, కరుణాకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనకు పెద్దపీట

- అభివృద్ధి, ఆధ్యాత్మిక వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.

**ప్రజా వాయిస్, మిర్యాలగూడ:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (BLR) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆర్డీఓ రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలకృష్ణతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజల ఆకాంక్షలు, త్యాగాల ఫలితంగా రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేస్తూ, ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం వేములపల్లి మండల కార్యాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. గ్రామాల వారీగా పనుల పురోగతిని తెలుసుకుని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.మరోవైపు మిర్యాలగూడ పట్టణంలో కొనసాగుతున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు సోదరభావం, ఐక్యతను చాటేలా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.అలాగే విశ్వకర్మ జయంతి సందర్భంగా మిర్యాలగూడలోని విశ్వకర్మ భవన్, పెద్ద శివాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ప్రత్యేక యాగంలో పూజలు నిర్వహించారు. విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, విశ్వకర్మ సమాజానికి చెందిన సోదర సోదరీమణులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు, మండల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాలనీకి కవచం - సీసీ కెమెరాల నిఘా

- భద్రతకు ప్రాధాన్యం
- రూ.3 లక్షల సహకారం అందించాం
- 2019 నుంచి అభివృద్ధి కార్యక్రమాలు
- ఉపేంద్రనాథ్ రెడ్డి

**ప్రజా వాయిస్// రాజేంద్రనగర్:** కాలనీ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని శ్రీ వేంకటేశ్వర కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.దొంగతనాలు, ఇతర అవాంఛనీయ ఘటనలను అరికట్టడంతో పాటు కాలనీలో ఎప్పటికప్పుడు నిఘా ఉండేలా సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అసోసియేషన్ తరపున రూ.3 లక్షల మొత్తాన్ని నార్సింగి సీఐ డి. విష్ణువర్ధన్ రెడ్డి,సెక్టార్ ఎస్ఐ శ్రీశైలంకు అందించినట్లు ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కాలనీలో భద్రతను మరింత పటిష్టం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.2019 నుంచి కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గతంలో మౌలిక వసతుల కొరతతో ఉన్న కాలనీలో ప్రస్తుతం డ్రైనేజీ,రోడ్లు, తాగునీరు వంటి సదుపాయాల కల్పనకు కృషి చేశామని చెప్పారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అసోసియేషన్ తరపున నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.కాలనీ అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యమయ్యేది కాదని,సభ్యులు,ప్రజలు, అధికారులు అందించిన సహకారంతోనే పలు సమస్యలను పరిష్కరించగలిగామని ఉపేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఇకపై కూడా ప్రజల సంక్షేమం,భద్రత, మౌలిక వసతుల మెరుగుదల కోసం అసోసియేషన్ తరపున మరింత చురుగ్గా పనిచేస్తామని తెలిపారు.



# కోదాడలో కొలువుల జాతరకు పోస్టర్ ఆవిష్కరణ

- ఈ నెల 19న మెగా జాబ్ మేళా..
- గ్రామగ్రామాన ప్రచారం చేయాలి:
- ముస్కు శ్రీనివాస్ రెడ్డి


**ప్రజా వాయిస్,కోదాడ:** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 19న కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పర్యవేక్షణలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జాబ్‌మేళా ద్వారా అందుబాటులోకి వచ్చే ఉద్యోగ అవకాశాలను ప్రతి గ్రామంలోని నిరుద్యోగ యువతకు చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్, మొగలాయికోట గ్రామ శాఖ అధ్యక్షుడు సింగారెడ్డి కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.



# వరంగల్ ఉమ్మడి జిల్లాలో డబ్బులిస్తే నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లు జారీ..?

- దళారుల చేతుల్లో అధికారులు?
- జిల్లా కలెక్టర్లు విచారణ జరపాలని వేడుకుంటున్న వికలాంగులు

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** వరంగల్ ఉమ్మడి జిల్లాలో వికలాంగుల సర్టిఫికెట్ల జారీలో భారీ అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దళారుల చేతుల్లో సంబంధిత అధికారులు డబ్బులిస్తే చాలు అర్హత లేకపోయినా వికలాంగులుగా సర్టిఫికెట్లు ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.దళారుల ద్వారా రూ. 20 వేల నుండి రూ. 50 వేల వరకు వసూలు చేసి, కొంతమంది అధికారులతో కుమ్మక్కై ఈ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నకిలీ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఉద్యోగాలు, పెన్షన్లు, రిజర్వేషన్లు పొందుతున్నారని అర్హులైన నిజమైన వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై ఉమ్మడి జిల్లా కలెక్టరులు విచారణ జరిపి, నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సర్టిఫికెట్లను రీ-వెరిఫికేషన్ చేయాలని ప్రజలు, డిమాండ్ చేస్తున్నారు .




# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అనసూయకు అరుదైన గౌరవం

- అల్వాల గ్రామ పాలకవర్గం ఘన సన్మానం
- విద్యార్థుల భవిష్యత్తుకు ఆమె సేవలు ప్రశంసనీయం

**ప్రజా వాయిస్, దుబ్బాక/మిరుదొడ్డి:** అల్వాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలికి జిల్లా స్థాయిలో గుర్తింపు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో అనసూయ చేస్తున్న కృషి, అంకితభావాన్ని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆమెను శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# రెక్కీ చేసి.. తాళాలు పగులగొట్టి.. దోపిడీ

- అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు
- నలుగురు నిందితుల అరెస్ట్
- 10.3 తులాల బంగారం, 30 తులాల వెండి, కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

**ప్రజా వాయిస్, రెబ్బెన**/ఆసిఫాబాద్ జిల్లా:కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పోలీసుల ప్రత్యేక దర్యాప్తుతో అంతర్‌జిల్లా దొంగల ముఠా గుట్టురట్టైంది. ఖైర్‌గావ్ గ్రామంలో జరిగిన చోరీ కేసును ఛేదించిన పోలీసులు నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 10.3 తులాల బంగారం, 30 తులాల వెండి, నాలుగు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు, తాళాలు పగులగొట్టేందుకు వినియోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డీఎస్పీ బి. అశోక్, రెబ్బెన సీఐ ఎం. సంజయ్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 7న ఖైర్‌గావ్‌లో ఇంటి యజమానులు బంధువు మృతి కారణంగా తాండూర్‌కు వెళ్లిన సమయంలో నిందితులు ఇంటిపై రెక్కీ నిర్వహించి, తాళం పగులగొట్టి విలువైన వస్తువులను అపహరించినట్లు పోలీసులు తెలిపారు.దర్యాప్తులో భాగంగా గురువారం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన స్విఫ్ట్ డిజైర్ కారును తనిఖీ చేశారు. కారులో బంగారం, వెండి, చోరీకి ఉపయోగించే సామగ్రి లభించడంతో అందులో ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో తాండూర్, ఖైర్‌గావ్, జక్కులపల్లి, రెబ్బెన ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.పట్టుబడిన వారిలో తాండూర్ శివాజీ నగర్‌కు చెందిన ఊపట్ల ప్రణయ్ (30), మంచెర్ల సతీష్ కుమార్ (29), రాజేశం (32), శాలిగామ కృష్ణ (32) ఉన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీ బి. అశోక్, సీఐ ఎం. సంజయ్, ఎస్ఐ వెంకట కృష్ణ, హెచ్‌సీ రవి కుమార్, పీసీలు నౌషాద్, వెంకటేష్‌లను జిల్లా ఎస్పీ నితికా పంత్ అభినందించారు.








# కరెంట్ కష్టాల్లో వ్యవసాయం

- రైతన్నల మహాధర్నా సబ్ స్టేషన్ ఎదుట రోడ్డెక్కిన రైతులు
- పంటలకు నీరందక ఎండిపోతున్నాయని ఆవేదన
- తక్కువ వోల్టేజీతో మోటార్లు దెబ్బతింటున్నాయని ఫిర్యాదు
- రైతులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి
- 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్

**పెద్ద శంకరంపేట, ప్రజా వాయిస్:** వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తరచూ విద్యుత్ కోతలతో పంటలు దెబ్బతింటున్నాయని ఆరోపిస్తూ పెద్ద శంకరంపేట మండల రైతులు గురువారం ఆందోళనకు దిగారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట పెద్ద సంఖ్యలో రైతులు ధర్నా నిర్వహించి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయానికి నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం వరి, పత్తి తదితర పంటలకు సాగునీరు అత్యవసరంగా అవసరమున్న సమయంలో విద్యుత్ కోతలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పంటలకు సకాలంలో నీరు అందించలేకపోతున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరా వేళలు స్పష్టంగా తెలియక రాత్రి సమయాల్లో పొలాల వద్దకు వెళ్లి మోటార్లు ఆన్ చేసుకోవాల్సి వస్తోందని, ఈ సమయంలో పాములు, తేళ్ల భయంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు.తక్కువ వోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదనవిద్యుత్ సరఫరా ఉన్న సమయంలో కూడా తక్కువ వోల్టేజీ సమస్య తలెత్తుతోందని రైతులు ఆరోపించారు. దీంతో వ్యవసాయ మోటార్లు, స్టార్టర్లు దెబ్బతిని వేల రూపాయల నష్టం వాటిల్లుతోందని తెలిపారు. ఒకవైపు విద్యుత్ కోతలు, మరోవైపు తక్కువ వోల్టేజీ సమస్యలతో సాగు మరింత భారంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

### రైతులకు భూపాల్ రెడ్డి సంఘీభావం

రైతుల ధర్నా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సబ్‌స్టేషన్ వద్దకు చేరుకుని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం లేదని విమర్శించారు. రైతుల పంటలకు సాగునీరు అందేలా విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ప్రతిపక్ష నాయకులు కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి రైతులతో కలిసి విద్యుత్ అధికారి శ్యాంసుందర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, దత్తు, లింగయ్య,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్ జగన్‌కు ఘన సత్కారం

- ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతిపై అభినందనలు

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన ధర్మసోత్ జగన్‌ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఘనంగా సత్కరించారు.హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో యూనియన్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం, జర్నలిస్టుల మధ్య సమన్వయానికి ఐ అండ్ పీఆర్ శాఖ కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో అధికారులు, మీడియా మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ధర్మసోత్ జగన్ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా పదోన్నతి లభించడం అభినందనీయమన్నారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లావుడియా రాము నాయక్, ప్రధాన కార్యదర్శి తేజావత్ భీముడు నాయక్ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు, ప్రభుత్వానికి మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ సమర్థవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మహిళా వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు గుగులోతు కళ్యాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లావుడియా రమేష్, తునఘర్ సైదులు, బానోతు రవిచంద్ర, సునావత్ రవీందర్, పాతలావత్ మోహన్‌తో పాటు పలువురు ట్రైబల్ జర్నలిస్టులు పాల్గొని జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# గతంలో వాళ్లకు అన్యాయం జరగలేదా....?

- ప్రధాన రహదారి విస్తరణలో నష్టపోయింది ఎంత
- అందులో వ్యాపారులు, నిరుపేదలు లేరా
- ఇప్పుడు బైపాస్ రోడ్డు వెడల్పు ఎందుకు తగ్గించాలి....?
- ప్రభుత్వం అవసరమైతే బాధితులను ఆదుకోవాలి
- ఎమ్మెల్యే చింత ప్రభాకర్







**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలోని ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న బైపాస్ రోడ్డు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. హిందువుగాను మంత్రులు సైతం శంకుస్థాపన చేశారు. సంగారెడ్డి లోని ఐబి నుంచి పెప్సీ కంపెనీ వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ కోసం పనులు ప్రారంభించారు. ఇందుకోసం అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఐబి ప్రహరీ గోడను కూల్చివేయడంతోపాటు అక్కడికి సమీపంలో ఉన్న డిఆర్ఓ, ఆర్డిఓ నివాస భవనాలను సైతం కూల్చివేశారు. అక్కడికి సమీపము నుంచి సాయిబాబా కమాన్ వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ వేసేందుకు అవసరమైన స్థలం ఉంది. సాయిబాబా ఖామాన్ నుంచి జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు వేయడం కోసం స్థలము సరిపోవడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 80 ఫీట్ల రోడ్డు వేయాలని దానికోసం టెండర్ కూడా వేయడంతో ప్రస్తుత ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చింత ప్రభాకర్ నిబంధన ప్రకారం 80 మీటర్ల రోడ్డు వేయవలసిందే అనీ పట్టుబట్టారు. దీంతో వ్యాపారులకు తీవ్ర నష్టం జరుగుతుందని.... భవనాలను కూల్చి వేయడం జరుగుతుందని దీనివల్ల నిరుపేదలు నష్టపోయే అవకాశం ఉందని జగ్గారెడ్డి మీడియాకు తెలిపారు. ఇందుకోసం 80 ఫీట్ల రోడ్డును 50 ఫీట్లకు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో చింత ప్రభాకర్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణను తగ్గిస్తే రానున్న రోజుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని... ఇరువైపున మురికి కాలువల నిర్మాణం కూడా చేపట్టవలసిన పరిస్థితి ఉందన్నారు. ఇందుకోసం 80 ఫీట్ల రోడ్డు నిర్మాణం చేస్తే మరో 10 ఫీట్ల వరకు మురికి కాలువ నిర్మాణం చేసే అవకాశం ఉంటుందని చింత ప్రభాకర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో జగ్గారెడ్డి రోడ్డు విస్తరణను 80 ఫీట్లు చేస్తే వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని... భవనాలను సైతం కూల్చి వేయవలసిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. దీనికి కౌంటర్ గా చింత ప్రభాకర్ సైతం ప్రధాన రహదారి విస్తరణ సమయంలో ఎన్ని వ్యాపార సంస్థలను కూల్చివేశారు... వాళ్లు లేకపోయారా... వారికి మీదకు నష్టం జరిగింది... అప్పట్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున బాధితులకు ఏ మేరకు న్యాయం చేశారు... ప్రస్తుతం బైపాస్ రోడ్డు నిర్మాణ బాధితులకు అదేవిధంగా నష్టపరిహారం చెల్లించడంతోపాటు వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించారు. జగ్గారెడ్డి మాత్రం ఎట్టి పరిస్థితుల్లో 50 మీటర్ల నుంచి రోడ్డు వేయడానికి అవకాశం లేదని.... అలా చేస్తే వ్యాపారాలు తీవ్రంగా నష్టపోతారని విషయాన్ని అధికారులు గుర్తించుకొని పనిచేయాలని కోరారు. దీంతో సంగారెడ్డిలో రాజకీయాలు బైపాస్ రోడ్డు అంశంపై తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి.

# గుప్త నిధుల కోసం అర్ధరాత్రి తవ్వకాలు..!

- పురాతన మసీదు వద్ద పది మంది పట్టివేత.. ముగ్గురు పరారీ

**ప్రజా వాయిస్,పెన్‌పహాడ్:** గుప్త నిధుల కోసం రాత్రివేళ రహస్యంగా తవ్వకాలు చేపడుతున్న పది మందిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం రాజుపేట ఆవాసం అనాజిపురంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బాలు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 16న రాత్రి రాజుపేట గ్రామంలోని పురాతన మసీదు ప్రాంతంలో కొందరు వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. అనుమానాస్పదంగా కదులుతున్న వారిని గమనించిన గ్రామస్తులు అక్కడికి చేరుకుని పది మందిని పట్టుకున్నారు.పోలీసులకు అప్పగించిన వారిలో దొంగరి మదన్, షేక్ సైదా, సయ్యద్ అమీర్ అలీ, షేక్ రహమాన్ రఫీ, షేక్ అహ్మద్, షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ మైనుద్దీన్, మొహమ్మద్ సుల్తాన్ మియా, మొహమ్మద్ యాసిర్, పల్లపు మీనయ్య ఉన్నారు. కాగా సయ్యద్ అక్బర్, కోమరరాజు నరసింహ, రూపాని వెంకన్న అక్కడి నుంచి పరారైనట్లు ఎస్ఐ తెలిపారు.తవ్వకాలకు ఉపయోగించిన గడ్డపార, పారతో పాటు ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై జీపీఓ పెరుమాళ్ల పిచ్చమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ బాలు నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# జైపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం

- పేషెంట్ ప్రాణాలతో చెలగాటం!
- బీపీ చూడకుండానే తప్పుడు రీడింగ్స్
- మగాడికి 'ఆడ'గా మార్చిన బ్లడ్ రిపోర్ట్!
- డీఎంహెచ్ ఓకు బాధితుడి ఫిర్యాదు


**ప్రజా వాయిస్ జైపూర్**, సెప్టెంబర్ 17 (జిల్లా ప్రతినిధి):మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) లో సిబ్బంది నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ఆసుపత్రికి వచ్చే పేద ప్రజల ప్రాణాలతో అక్కడి సిబ్బంది తీవ్రంగా చెలగాటమాడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఒక బాధితుడి విషయంలో వరుసగా జరిగిన రెండు ఘటనలు ఇక్కడి వైద్య సేవల దుస్థితికి అద్దం పడుతున్నాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నిన్న ఆయన జైపూర్ పీహెచ్‌సీకి వెళ్లగా, ఓపీ చీటీ రాసే కౌంటర్ వద్ద ఉన్న నర్సులు కనీసం బీపీ (రక్తపోటు) కూడా పరీక్షించకుండానే ఇష్టారాజ్యంగా ఓపీ పత్రంపై '100' అని రాసి డాక్టర్ వద్దకు పంపించారు. అనుమానం వచ్చిన బాధితుడు లోపల డాక్టర్‌ను కలిసి ప్రత్యేకంగా అడిగి మళ్లీ చెక్ చేయించుకోగా, ఆయనకు బీపీ చాలా ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఒకవేళ బాధితుడు అడగకపోయి ఉంటే, సిబ్బంది రాసిన తప్పుడు రీడింగ్ ఆధారంగా ప్రాణాంతకమైన తప్పుడు వైద్యం జరిగే ప్రమాదం ఉండేదని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ల్యాబ్ రిపోర్టుల్లోనూ దారుణమైన పొరపాట్లు:

ఇదే ఆసుపత్రిలో ఈరోజు సదరు బాధితుడు రక్త పరీక్షలు (బ్లడ్ టెస్ట్) చేయించుకోగా, ల్యాబ్ సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. బాధితుడు పురుషుడు అయినప్పటికీ, ల్యాబ్ రిపోర్టులో జెండర్ కాలమ్‌లో స్త్రీ అని ముద్రించి ఇచ్చారు. కనీసం పరీక్షకు వచ్చిన వ్యక్తి




ఆడా, మగా అనే విచక్షణ కూడా లేకుండా రిపోర్టులు ఇవ్వడంపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకుని వచ్చే పేద రోగుల ఆరోగ్యంతో ఇంతలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై బాధితుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణమైన పొరపాట్లు, సిబ్బంది బాధ్యతారాహిత్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జైపూర్ పీహెచ్‌సీపై ఆకస్మిక తనిఖీలు జరిపి, బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వైద్య సేవలను మెరుగుపరచాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ కృషి

**తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం చారిత్రాత్మక నిర్ణయం: నోముల భగత్**



**ప్రజా వాయిస్-తిరుమలగిరి (సాగర్):** గిరిజన బిడ్డలకు విద్య, ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి నోముల భగత్ కుమార్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని రంగుండ్ల గ్రామంలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచినందుకు కృతజ్ఞతగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నోముల భగత్ కుమార్ పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం, పోడు భూములకు హక్కులు కల్పించడం, గిరిజనులకు విద్య, ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో ప్రోత్సాహం అందించడం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవమే లక్ష్యంగా కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని నోముల భగత్ కొనియాడారు. కార్యక్రమానికి ముందు గ్రామస్తులు కోలాటం, గిరిజన సంప్రదాయ నృత్యాలతో సందడి చేస్తూ కేసీఆర్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాణావత్ బాబురావు నాయక్, కేతావత్ బిక్ష నాయక్, కొట్యా నాయక్, మేకపోతుల కార్తీక్, పోతుగంటి తిరుమల్, వీరబోయిన మల్లికార్జున్, ఆంగోత్ పకీర, ఆంగోత్ స్వామి, చవ్వ నాసర్‌రెడ్డి, ఆంగోత్ బాబురావు నాయక్, ధరావత్ స్వామి, ధరావత్ మంగ్త, ఆంగోత్ హనుమ, ఆంగోత్ మాంగ్య, ఆంగోత్ రాజు, ఆంగోత్ మహేష్, పల్లె నరేష్, పోలేపల్లి సత్యం, ఆంగోత్ శీను, రాచమల్ల భరత్, బోడ రవి, బిక్షం రెడ్డి, పాశం భాస్కర్‌రెడ్డి, బుర్రి జాన్‌రెడ్డి, సురానాయక్, రాములు నాయక్, రెడ్యా, హామిలి, కమిలి విజయతో పాటు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## డిజిటల్ పంట నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఏవో మాధవి లత

**చందేపల్లిలో డిజిటల్ క్రాప్ సర్వే**

**మోటకొండూర్, సెప్టెంబర్ 17 (ప్రజా వాయిస్):-** మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమం గురువారం కొనసాగింది. వ్యవసాయ శాఖ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను పరిశీలించి, సాగు చేస్తున్న పంటల వివరాలు, విస్తీర్ణాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేస్తున్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమాచారాన్ని కచ్చితంగా, పారదర్శకంగా నమోదు చేయడమే లక్ష్యంగా ఈ సర్వే చేపట్టినట్లు మండల ఏవో మాధవి లత తెలిపారు. రైతులు తమ పొలాల వివరాలను సర్వే సిబ్బందికి అందించి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవీలత, ఏఈఓ స్నేహ, సర్వేయర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగులో సేంద్రియ పద్ధతులు పాటించాలి

**రైతులకు ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారుల అవగాహన**



**శామీర్ పేట / ప్రజా వాయిస్ :** మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దమర్రి గ్రామంలో గురువారం గ్రంథాలయం వద్ద ఉద్యాన, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల సాగులో సేంద్రియ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూరగాయల పరిశోధన కేంద్రం, ాఖూ+ హార్టికల్చర్ యూనివర్సిటీకి చెందిన సీనియర్ సైంటిస్ట్ డా. జె. శ్రీనివాస్ రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... కూరగాయల సాగులో అధిక దిగుబడుల కోసం విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా, నేల స్వభావాన్ని కాపాడే సేంద్రియ పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులు, సహజ పద్ధతుల్లో పురుగు నివారణ, పంటల మార్పిడి, నేల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై రైతులకు వివరించారు. సేంద్రియ పద్ధతులతో సాగు చేయడం వల్ల నేల సారవంతతను కాపాడటంతో పాటు పంటల నాణ్యత మెరుగుపడుతుందని, సాగు ఖర్చులను నియంత్రించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా కూరగాయలపై పురుగు, తెగుళ్ల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ--ఉద్యాన శాఖల అధికారుల సలహాలు తీసుకుని శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు లత, శ్రీలత, లత, ప్రోగ్రెసివ్ రైతు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఉద్యాన శాఖ అధికారులు స్వప్నిక, వెంకట్ రమణ, వ్యవసాయ అధికారి ప్రవీణ, ఏ.ఈ.ఓ సురేష్, హెచ్.ఈ.ఓ సంధ్య, ఎఫ్.పి.ఓ అధ్యక్షుడు సీతారామరావు, మట్టి శాస్త్రవేత్త, ్రా×ఖ మేనేజర్ హుస్సేన్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు సేంద్రియ కూరగాయల సాగుకు సంబంధించిన పలు అంశాలపై నిపుణులను అడిగి తెలుసుకున్నారు. శాస్త్రీయ అవగాహనతో, పర్యావరణహిత పద్ధతులతో సాగు చేపట్టి నాణ్యమైన దిగుబడులు సాధించాలని అధికారులు రైతులకు సూచించారు.



## బుర్కచర్ల లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు....

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ కవిత రవి....**

**మోతె, సెప్టెంబర్ /ప్రజా వాయిస్** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మోతె మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధరావత్ కవిత రవి గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసాని మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మరబోయిన గోపి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుముల శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రవీందర్ అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- అమరవీరుల త్యాగాల పునాదులపైనే తెలంగాణ సిద్ధించింది
- కెసిఆర్ పాలనలోనే రైతులకు, ప్రజలకు నిజమైన సంక్షేమం



**ప్రజా వాయిస్ గోదావరిఖని** తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో త్రివర్ణ పతాకావిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 17న నియోజకవర్గ కేంద్రమైన గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మద్రాస్ రాష్ట్రంలో భాగమైన నాటి రోజుల నుంచి, స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం సాగిన పోరాటాలు, అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందని గుర్తుచేశారు. మా నీళ్లు, మా నిధులు, మా నియామకాలు అనే ఆకాంక్షలతో సాగిన మలిదశ ఉద్యమంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. ?గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని, ప్రస్తుతం మాత్రం రైతాంగం ఎరువులు, సాగునీరు, విద్యుత్ సమస్యలతో అల్లాడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ఉద్యమాల గడ్డ అయిన ఈ ప్రాంతం నుంచి మళ్లీ కేసీఆర్‌ని ముఖ్యమంత్రిని చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో మురళీధర్ రావు, పిటి స్వామి, మేకల సమ్మయ్య యాదవ్, మారుతి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విశ్వకర్మ జయంతి మహా యజ్ఞం ఘనంగా నిర్వహణ

**జెండా ఆవిష్కరణ.. మహా యజ్ఞం.. హాలియాలో విశ్వబ్రాహ్మణుల బైక్ ర్యాలీ**

**ప్రజా వాయిస్ / నల్గొండ క్రైమ్:** అనుముల మండలం హాలియా పట్టణంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు విశ్వకర్మ మహా యజ్ఞాన్ని నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మహా యజ్ఞం నిర్వహించి విశ్వకర్మ భగవానుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో హాలియా పట్టణ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. విశ్వకర్మ జయంతి విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి, దేవాలయ చైర్మన్ చెన్నోజు మోహనాచారి, గోల్డ్ షాప్ యూనియన్ అధ్యక్షుడు కటకం మురళాచారి, గౌరవ అధ్యక్షుడు కటకం శంభాయాచారి, గంటి సాగరాచారి, శ్రీనివాసచారి, కంచోదు కృష్ణమాచారి, పోలోజు శంకరాచారి, పరిపూర్ణాచారి, థౌడోజు యాదగిరిచారి, తారక బ్రహ్మచారి, బ్రహ్మచారి, శ్రీనివాసచారి, ద్రోణాచారి, లక్ష్మణాచారి, అంజయ్యచారి, శివచారి, కోటయ్యచారి, నరేష్‌చారి, సత్యనారాయణచారి, వెంకటాచారి, శంకరాచారి, గోవిందయ్యచారి, యుగంధర్‌చారి, ధర్మచారి, గణేష్‌చారి, కృష్ణచారి, ఆంజనేయచారి, నాగచారి, కొండలచారి, రాజశేఖర్‌చారి, మహేంద్రచారి, లక్ష్మయ్యచారి, గొట్టిముక్కల నరసింహచార్యులు, రాంబాబుచారి, మల్లయ్యచారి, రాజేష్‌చారి, సాయిచారి, ప్రేమ్‌కుమార్, నిఖిల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళ హత్య కేసులో భార్యాభర్తలిద్దరూ అరెస్ట్..

**కడవెండిలో వృద్ధ మహిళ అనుమానాస్పద మృతి కేసులో కీలక మలుపు.**

**కుటుంబ కలహాల నేపథ్యంలో దాడి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడి.**

**మృతదేహంపై గాయాల గుర్తులతో వెలుగులోకి వచ్చిన ఘటన.**

**మరణాన్ని అనారోగ్యంగా చిత్రీకరించి అంత్యక్రియలకు ప్రయత్నం.**



**ప్రజా వాయిస్ ప్రతినిధి/ పాలకుర్తి/ సెప్టెంబర్ 17** జనగామ జిల్లా:దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలో వృద్ధ మహిళ అనుమానాస్పద మృతి ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం మృతురాలు ఉపేంద్ర (వయస్సు వివరాలు దర్యాప్తులో నిర్ధారించవలసి ఉంది). ఆమె తన కుమారుడు పెండొట వెంకటేశ్వర్లు, సోమనర్సయ్య,వయస్సు 54 సంవత్సరాలు,వృత్తి:గోల్డ్ వర్క్, ప్రస్తుతం కడవెండి గ్రామంలో నివసిస్తున్న ఇంటికి సుమారు నాలుగు నెలల క్రితం వచ్చినట్లు సమాచారం. కుటుంబంలో తరచుగా జరుగుతున్న గొడవలు, మృతురాలి పట్ల ఉన్న విభేదాల నేపథ్యంలో 08.09.2026 రాత్రి వెంకటేశ్వర్లు,అతని భార్య పెండొట వనిత, వెంకటేశ్వర్లు, వయస్సు 31 సంవత్సరాలు మృతురాలిపై దాడి చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఆమె మృతి చెందినట్లు నిందితులు పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. మృతురాలి మరణాన్ని అనారోగ్యం కారణంగా జరిగినట్లుగా చూపించి అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు విచారణలో వెల్లడైంది. అయితే మృతురాలి శరీరంపై గాయాల గుర్తులు కనిపించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామకు తరలించారు. తదుపరి, పోస్టుమార్టం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయనే భయంతో నిందితులు కడవెండి గ్రామ సర్పంచ్ బషిపాక రాములును సంప్రదించి జరిగిన విషయాన్ని వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. సర్పంచ్ ఇద్దరు నిందితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించగా, నిందితులు పోలీసుల ఎదుట తమకు తెలిసిన విషయాలను వెల్లడించారు. తర్వాత పాలకుర్తి సిఐ భరత్ సుమన్ వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం జనగామ కోర్టు యందు హాజరు పరిచారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఎస్సై సృజన్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.



# విమోచన దినోత్సవాన్ని 'ప్రజాపాలన' అనడం సిగ్గుచేటు: బీజేపీ

**మోటకొండూర్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి**

**మోటకొండూరు సెప్టెంబర్ 17 (ప్రజా వాయిస్):-**
మోటకొండూర్ మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్లంల శ్రీధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే, తెలంగాణ ప్రజలు మాత్రం రజాకార్ల అరాచక పాలనలో తీవ్ర అణచివేతకు గురయ్యారని గుర్తుచేశారు. రజాకార్లను ఎదిరించి ఎంతోమంది పోరాట యోధులు అమరులయ్యారని, వారి త్యాగాల ఫలితంగా, నాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విముక్తి లభించిందని కొనియాడారు. నాటి సాయుధ పోరాట చరిత్రను, రజాకార్ల అకృత్యాలను రాబోయే తరాలకు తెలిసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఎన్నో పోరాటాలు చేసిందని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజును 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతో జరపడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి, చిర్ర రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాండురంగారెడ్డి, అధికార ప్రతినిధి పాశం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తొడిగల సురేందర్ రెడ్డి, గౌరవ వార్డు సభ్యులు రేగు మల్లేష్, ఆలేటి నాగరాజు, వాకిటి అనిల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పల్లె నరేష్, నాయకులు రేగు ఉపేందర్, జువిలికపల్లి శ్రీను, బాల్ద నర్సింహులు, శనిగరం ప్రదీప్, భూమండ్ల మురళి, చెందోజు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, పాశం శంకర్ రెడ్డి, సుల్తాన్ సతీష్, రేగు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చేయూత

**మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత**

**మోటకొండూరు/ప్రజా వాయిస్ :-**
మోటకొండూరు మండల కేంద్రంలో ఇటీవల అకాల మరణం చెందిన గాజరాజు సురేష్ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అండగా నిలిచింది. ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బుగ్గ కొమరయ్య ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడంతో పాటు, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు, పేదింటి ఆడపడుచుల వివాహాలకు బీర్ల ఫౌండేషన్ ద్వారా అనిత అందిస్తున్న ఆర్థిక తోడ్పాటును విశేషంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధ రాజు, జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు భూమండ్ల అశోక్, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, వార్డు సభ్యులు జూకంటి మధు, బాల్ద మధు, నక్కీర్త ఉప్పలయ్య, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, భూమండ్ల ఇస్తారి, దడిగె నర్సింలు, మండల నాయకుడు అద్దమడుగు నాగరాజు, మహిళా నాయకురాలు అంగడి మహేశ్వరి, బీఎల్ఏలు బోట్ల నాగులు, కొల్లూరి రంజిత్, గాజరాజు నాగులు, గాజరాజు శివ, గాజరాజు జహంగీర్, వడ్డేబోయిన మచ్చగిరి, వడ్డేబోయిన మహేష్, వడ్డేబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ ఎఫ్, సి ఆర్ పి ఎస్ పురోగతిపై సమీక్ష

**సహజ వ్యవసాయ పద్ధతులపై రైతులకు మరింత అవగాహన కల్పించాలి.**

**జిల్లా కోఆర్డినేటర్ విక్రమ్.**
ప్రజా వాయిస్/ఆత్మకూరు(ఎం): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం లోని అపల్లెర్ల క్లస్టర్‌లో ఎన్ ఎఫ్, సి ఆర్ పి ఎస్ అమలుచేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ ఎం ఎన్ ఎఫ్) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పురోగతిని (ఎన్ ఎం ఎన్ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ విక్రమ్ సమీక్షించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్ సమక్షంలో ప్రకృతి వ్యవసాయం, సి ఆర్ పి ల పనితీరు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న సహజ వ్యవసాయ కార్యక్రమాలు, రైతులకు కల్పిస్తున్న అవగాహన తదితర అంశాలను సమీక్షించారు. సహజ వ్యవసాయ పద్ధతులపై రైతులకు మరింత అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు జంగ.రవి, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం కాదు.. తెలంగాణ విమోచన దినోత్సవంగానే నిర్వహించాలి

**ప్రధానమంత్రి నరేంద్రమోదీకి జన్మదిన వేడుకలు**

**బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి**

**ప్రజా వాయిస్ హన్మకొండ /ఆత్మకూర్**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవంగా కాకుండా అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగానే నిర్వహించాలని బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 సందర్భంగా ఆత్మకూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి, అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం, రజాకార్ల పాలనలో కొనసాగిందన్నారు. రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన పోరాటంలో ఎందరో అమరులయ్యారని తెలిపారు. అప్పటి ఉప ప్రధాని, కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. తెలంగాణ చరిత్ర, రజాకార్ల అరాచకాలు, విమోచన పోరాటంలో అమరులైన వారి త్యాగాలను పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని, యువతకు తెలంగాణ విమోచన చరిత్రపై అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేసిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడం సరైన విధానం కాదని, గతంలో తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విస్మరించిందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు



ముత్యాల శ్రీనివాస్ గౌడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, ఇర్సడ్ల సదానందం, ఎదులాపురం శ్రావణ్ కుమార్, సర్పంచ్ మోరే రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పైడి పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, వేములపల్లి శ్రీలత, మామునూరు శ్రీనివాస్, ముద్దేర గోపాల్, రాచర్ల నరేష్, వంగాల బుచ్చిరెడ్డి, జక్కుల మహేందర్, పీసాల సాంబయ్య భయ్యా మార్గం మాచర్ల స్వామి బలభద్ర దినేష్ పెండ్యాల సునీల్ రెడ్డి కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ..

**ఎమ్మెల్యే మందుల సామేలు**

**ప్రజా వాయిస్/అడ్డగూడూరు:**
తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ సాధ్యమైందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండలంలోని ధర్మారంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందు ఉండి కొట్లాడిన కాబట్టి తాను చనిపోయిన ఈ చిహ్నం చిరస్థాయిగా గుర్తుగా ఉండాలనే ఉద్దేశంతో ధర్మారం చెరువు కట్టకు అమరవీరుల స్థూపాన్ని నిర్మించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి సంకేతం పంపిన గడ్డ తుంగతుర్తి అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కాటూరి రాంచంద్ర రెడ్డి, మందుల లెబి, బీఎన్, స్వరాజ్యం, సీఎల్, నల్ల నరసింహ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యల చరిత్ర మర్చి పోలేనిదని గుర్తు చేశారు. నైజాం ప్రభుత్వం ఉస్మాన్ అలీ ఖాన్, కాసిం రజ్వీ దొరలతో, దేశ్ముకులతో జంట కట్టి పేద ప్రజలను దోపిడీ చేస్తే 1948లో నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు జరిగిందన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే, తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న (13 నెలల) తర్వాత స్వాతంత్రం వచ్చిందని అన్నారు. నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అని నల్లగొండ అంటేనే ఒక చరిత్ర అన్నారు. కమ్యూనిస్టు, కాంగ్రెస్ పోరాటం ద్వారా నైజాం ప్రభుత్వం భారత ప్రభుత్వానికి సరెండర్ అయిందని గుర్తు చేశారు. బీజేపీకి విమోచన దినోత్సవానికి ఎలాంటి సంబంధం లేదని అప్పుడు బీజేపీ పార్టీని పుట్టలేదని అన్నారు. బీజేపీకి త్యాగాలు, పోరాటాలు తెల్వదని అన్నారు, సెప్టెంబర్ 17 విమోచన దినం కాదని, తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన రోజు అని, తెలంగాణకు విముక్తి కలిగిన రోజు అని పేర్కొన్నారు. ఎంతోమంది తెలంగాణ అమరవీరుల పోరాటాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని 1969లోనే తెలంగాణ ఉద్యమం మొదలైందని ఆనాడే 369 మంది నేల రాలారాన్నారు. మలిదశ ఉద్యమం మొదలై ఎంతోమంది విద్యార్థులు అమరులైతే తెలంగాణ వచ్చిందని వారి త్యాగ ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారికి చిహ్నంగా ఈ స్థూపం విరజిల్లాలని అమరవీరులకు, కాల్చి వేయబడ్డ వాళ్లకు ఈ స్థూపం దిక్సూచిగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులు తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తనతో పాటు ఉద్యమం చేసిన నాయకులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో చరిత్రలో లేని మెజార్టీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన నియోజకవర్గ ప్రజలకు అందేలా చూడడం నాబాధ్యత అని అన్నారు. బిక్కేరు వాగుపై చెక్ డ్యాంలు నిర్మించడం ద్వారా



సాగునీరు పుష్కలంగా లభిస్తుందని అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏటిసి భవన నిర్మాణాలను తొందర్లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, తాహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, సర్పంచ్ మేకల మేరీ ఆనంద్ ఆయా గ్రామాల సర్పంచ్లు బాలశౌరి, రమేష్, శ్రీకాంత్, సోమనారాయణ, అంబేద్కర్, లింగస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విద్యాసాగర్, సోమయ్య కాంగ్రెస్ నాయకులు జోజి, సైదులు, సత్యనారాయణ, సోమిరెడ్డి, రమేష్, రవీందర్ రావు, నరేష్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, ఉమేష్ ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లావ్యాప్తంగా ఘనంగా ప్రజాపాలన, విమోచన దినోత్సవ వేడుకలు









**ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా**
సిద్దిపేట జిల్లావ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవం మరియు తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం పలు మండలాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ దండి లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొగుట మండల మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ చెరుకు విజయ్ (అమర్) రెడ్డి, మిరుదొడ్డి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఇందిరా గాంధీ ప్రాంగణంలో మండల అధ్యక్షుడు నర్రా రాజిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిచేందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. మరొకవైపు, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని దుబ్బాకలోని ఛత్రపతి శివాజీ చౌరస్తాలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పంతో నిజాం రాక్షస పాలన నుంచి విముక్తి పొంది స్వేచ్ఛ సాధిస్తే, నేడు కొందరు నాయకులు నిజాంను కీర్తించడం సిగ్గుచేటని మండిపడ్డారు. పరకాల, వీరభైరన్‌పల్లి, గుండ్రాంపల్లి, నిర్మల్ లలో వేలాది మంది ప్రాణాలను బలితీసుకున్న నిజాంను పొగడటం అమరవీరులను అవమానించడమేనన్నారు. తెలంగాణ విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, కేంద్ర ప్రభుత్వంలాగే రాష్ట్రంలోనూ ఈ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు స్థానిక నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**అన్నప్రసాద నిర్వహణ కోసం రూ 50,000 అందజేసిన గోవర్ధన్ రెడ్డి**

**జిన్నారం ప్రజావాయిస్**
గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించే అన్నప్రసాద నిర్వహణ కోసం గోవర్ధన్ రెడ్డి రూ.50,000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తుల రమేష్, సురభి కుమార్ గౌడ్, నాయకులు పడమటి లక్ష్మారెడ్డి, వెంకట్రాంరెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కాసోజి రవీంద్ర చారి, సభ్యులు వి. లక్ష్మణ్ చారి, రమేష్ చారి, అశోక్ చారి, ఆంజనేయులు చారి, సత్యనారాయణ చారి, భాస్కర్ చారి, దామోదర్ చారి, నరసింహ చారి, కృష్ణ చారి, రామచందర్ చారి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటతాలు చారిత్రాత్మకం

## దేశంలో భూ పోరాటాలకు స్ఫూర్తిదాయకం విలీన దినోత్సవం లో సిపిఎం నాయకులు

**ప్రజా వాయిస్ కామారెడ్డి/**
తెలంగాణ పోరాట వారోత్సవాల స్ఫూర్తితో భూ పోరాటాలను కొనసాగిస్తాంఅని మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టండనీ నాటి పోరాట యోధుల స్ఫూర్తిని ప్రజలకు తెలియజేయలని విలీన దినోత్సవ సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ పిలుపు ఇచ్చారు.భూమి భుక్తి విముక్తి కోసం దొరలకు, జాగిరిదారులకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా భూ పోరాటాలు కొనసాగిస్తామని సుధాకర్ తెలిపారు. నాటి చరిత్రను, పోరాట స్ఫూర్తిని, వారి త్యాగాన్ని మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందూ, ముస్లింల మధ్య జరిగిన వివాదంగా చిత్రీకరిస్తున్న వక్రీకరణ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. శు క్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ విలీన దినోత్సవ సభ కు సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షత వహించగాలి ముఖ్యఅతిథిగా సుధాకర్ పాల్గొని



మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రాంతంలో నైజాం సర్కార్, జమీందారులు, భూస్వాములు, రజాకార్ల నిర్బంధ వెట్టి చాకిరికి, దోపిడికి వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంత వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, వృత్తిదారులు ఐక్యంగా దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి పోవాలని ఎర్రజెండా నాయకత్వంలో సాగించిన మహోత్తరమైన పోరాటమే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని తెలిపారు. ఈ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు దక్కిందని, 3 వేలకు పైగా గ్రామాలు విముక్తి పొంది గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారని, 4 వేలకు పైగా ప్రజలు, కమ్యూనిస్టు యోధులు, రైతు కూలీలు చనిపోయారని తెలిపారు. కౌలు రైతులకు భూములపై హక్కును కల్పించే కౌల్దారి చట్టాన్ని సాధించామని చెప్పారు. నాటి యోధుల పోరాట ఫలితంగా నేడు పేదలు అనుభవిస్తున్న ఇనాం భూములు, అసైన్డ్ మెంట్ భూములు, చెరువు శిఖం భూములు వంటివి సాధించుకున్నారని చెప్పారు. ఇలాంటి చరిత్ర కలిగిన పోరాటాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ వక్రీకరించడంమంటే వారి దిగజారుడు విధానానికి నిదర్శనమని చెప్పారు. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడం కోసం అమరుల రక్తతర్పణం గావించిన ప్రతి గ్రామంలో సభలు, ఊరేగింపులు జరిపి మత ఉన్మాదులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నేడు అభివృద్ధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల భూములను లాక్కొని కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సాయిధ పోరాట స్ఫూర్తితో భూమి, కూలీ, ఇండ్ల స్థలాలు, ఇండ్లు, సంక్షేమ పథకాల అమలుకై ఐక్యంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యం, నారాయణ, మాధవి రాజు కుమార్ తదితరులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# చెత్త వర్గీకరణతోనే ఆరోగ్యవంతమైన సమాజం

- కన్నాల లో 'స్వచ్ఛత హి సేవా'
- తడి, పొడి చెత్తను వేరు చేయాలి: సర్పంచ్ గుడిసె గట్టయ్య

**ప్రజా వాయిస్ మంథని**
పరిసరాల పరిశుభ్రత మరియు సరైన వ్యర్థాల నిర్వహణతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం మంథని మండలం కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'స్వచ్ఛత హి సేవా' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ మరియు నాలుగు రకాల చెత్తను వేరు చేయడంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి తమ ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. చిన్నతనం నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని, ఇళ్లతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాఠశాల సైన్స్ టీచర్ రాధిక విద్యార్థులకు వ్యర్థాల వర్గీకరణ విధానంపై ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదే దివ్య సంజీవరెడ్డి, వార్డు సభ్యులు రామగిరి సంపత్, పంచాయతీ కార్యదర్శి కాశెట్టి మధుకర్, ఉపాధ్యాయులు సంపత్, వెంకన్న, రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆత్మకూరు(ఎం)లో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**ప్రజా వాయిస్/ఆత్మకూరు (ఎం):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొబ్బల ఇంద్రారెడ్డి,దయ్యాల కుమారస్వామి,గుర్రం చైతన్య, నాగం సత్తిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు గోరుపల్లి మల్లారెడ్డి,కోరే లక్ష్మణ్,మజ్జిగ నరేష్ ,బండారి సత్యనారాయణ,పరకాల రాంబాబు,వెంకటేశ్,లోడి వెంకటయ్య,బబ్బూరి శివలింగం, భాష బోయిన లింగయ్య,జక్క కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.




# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**ప్రజా వాయిస్/ఆత్మకూరు(ఎం):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అనంత రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కొట్లాడిన అమరవీరుల త్యాగాల ఈ రోజు తెలంగాణ భారతదేశంలో విలీనమైందని తెలిపారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాల వల్ల తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ముందుకు వెళుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దీగోజు నరసింహ చారి, మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నోముల వెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్, పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేశం గౌడ్,జట్ట ధనుంజయ, శ్రీరాముల భావన ఋషి, సూగురి హరిబాబు, ఎలగందుల మహేష్, అనుబంధ సంఘాలు నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు పాల్గొన్నారు.



# ఖానాపూర్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**ప్రజా వాయిస్ మంథని**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఖానాపూర్ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సర్పంచ్ అరుణ గట్టయ్య పేర్కొన్నారు.



# మోడీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, జమ్మి చెట్టు నాటిన తుమ్మల మురళీధర్ రెడ్డి

**ఆత్మకూరు:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరులోని సాయిబాబా ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోడీ పేరు మీద అర్చన చేయించి, అనంతరం ఆలయ ప్రాంగణంలో జమ్మి చెట్టును నాటారు.ఈ సందర్భంగా తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ గారి జన్మదినాన్ని దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలతో జరుపుకుంటున్నామని తెలిపారు. 25 ఏళ్ల ప్రజాసేవలో దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, జాతీయ భద్రతకు మోడీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.పేదలు, రైతులు, మహిళలు, యువత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై తన ప్రతిష్ఠను మరింత బలోపేతం చేసుకుంటోందని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీకి సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, ఆయన నాయకత్వంలో భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య బిజెపి కార్యవర్గ సభ్యుడు బొబ్బ ల ఇంద్రారెడ్డి , గుర్రం చైతన్య నాగం సత్తిరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ మండల ప్రధాన కార్యదర్శులు గోరుపల్లి మల్లారెడ్డి, కోరే లక్ష్మణ్ మజ్జిగ నరేష్( ఉపసర్పంచ్) బండారి సత్యనారాయణ భూత్ అధ్యక్షులు పొడుగు వెంకటేష్ లోడి వెంకటయ్య, భాష బోయిన లింగయ్య, జక్క కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మోదీ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

**ప్రజా వాయిస్/ తుర్కపల్లి**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర ట్రేడర్స్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుకూరి చలమయ్య ఆధ్వర్యంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ




కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రజాసేవనే పరమావధిగా భావించి అవసరమైన వారికి అండగా నిలవడమే మోదీ సేవాస్ఫూర్తికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

# పోక్సో కేసులో వ్యక్తికి 20 ఏళ్ల జైలు శిక్ష

**ప్రజా వాయిస్/తుర్కపల్లి**
పోక్సో కేసులో వ్యక్తికి 20 ఏళ్ల జైలు శిక్ష ,పదివేల రూపాయల జరిమానా భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ పిఓసిఎస్ఓ కోర్టు విధించింది. ఎస్సై శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం పెద్దతండకు చెందిన దిరావత్ నవీన్ పై 2021లో పిఓపిఎస్ఓ చట్టం క్రింద కేసు నమోదు అయింది 1-11-2021 సంవత్సరంలో ఫిర్యాదు దారుడు తుర్కపల్లి పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. 31- 10 -2021 సాయంత్రం సమయంలో తన మైనర్ కుమార్తె సుమారు రెండు సంవత్సరాల వయసు గల అమ్మాయి పొరుగు ఇంటికి వెళ్లిందని, కొద్దిసేపటి తర్వాత చిన్నారి ఏడుపును గమనించిన తల్లి వెంటనే



ఇంటికి తీసుకెళ్లి చూడగా తన కుమార్తెపై లైంగిక దాడి జరిగిందని తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విచారణ సందర్భంగా పోలీసులు సంబంధిత సాక్షాలను సేకరించి న్యాయస్థానంలో చార్జి దాఖలు చేశారు. కేసు తనంతరం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు విచారణ జరిపి అతనికి 20 సంవత్సరాల జైలు శిక్ష పదివేల రూపాయల జరిమానాను విధించినట్లు పోలీసులు తెలిపారు



# మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప సర్పంచ్ గాదేపాక కిరణ్

**ప్రజావాయిస్ / పాలకుర్తి**
పాలకుర్తి మండల కేంద్రంలో ప్రతి వారం జరిగే సంతలో అమ్మకం, మరియు కొనుగోలు దారులు, ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా 3లక్షల రూపాయలతో మంజూరైన, మరుగుదొడ్ల నిర్మానానికి స్థానిక ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల ఆత్మ అభిమానమే ముఖ్యమని, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కత్తుల నరేష్, వీరమనేని హనుమంతరావు, కామారపు.సునీల్, సలేంద్ర.రమా సోమన్న, కమ్మగాని.సుధాకర్,, నెమరుగమ్ముల శ్రీనివాసరావు, కత్తి.దస్తగిరి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారసులు కమ్యూనిస్టులే

## సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి

**ప్రజా వాయిస్.. వీపనగండ్ల**

సిపిఎం విపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం వీపనగండ్ల గ్రామంలో బైకులతో వీధుల నుండి తిరిగి పాత బ్యాంకు ఎదుట సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రాంతంలో నైజాం సర్కార్, జమీందారులు, భూస్వాములు, రజాకార్ల నిర్బంధ వెట్టి చాకిరికి, దోపిడికి వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంత వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, వృత్తిదారులు ఐక్యంగా దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి పోవాలని ఎర్రజెండా నాయకత్వంలో సాగించిన మహోత్తరమైన పోరాటమే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని తెలిపారు. ఈ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు దక్కిందని, 4 వేలకు పైగా గ్రామాలు విముక్తి పొంది గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారని, 4 వేలకు పైగా ప్రజలు, కమ్యూనిస్టు యోధులు, రైతు కూలీలు చనిపోయారని తెలిపారు. కౌలు రైతులకు భూములపై హక్కును కల్పించే కౌల్దారి చట్టాన్ని సాధించామని చెప్పారు. నాటి యోధుల పోరాట ఫలితంగా నేడు పేదలు అనుభవిస్తున్న ఇనాం భూములు, అసైన్డ్ మెంట్ భూములు, చెరువు శిఖం భూములు వంటివి సాధించుకున్నారని చెప్పారు. ఇలాంటి చరిత్ర కలిగిన పోరాటాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ వక్రీకరించడమంటే వారి దిగజారుడు విధానానికి నిదర్శనమని చెప్పారు. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడం కోసం అమరుల రక్తతర్పణం గావించిన ప్రతి గ్రామంలో సభలు, ఊరేగింపులు జరిపి మత ఉన్మాదులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నేడు అభివృద్ధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల భూములను లాక్కొని కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సాయిధ పోరాట స్ఫూర్తితో భూమి, కూలీ, ఇండ్ల స్థలాలు, ఇండ్లు, సంక్షేమ పథకాల అమలుకై ఐక్యంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, గోపాల్ దిన్నె గ్రామం ఉప సర్పంచ్ వెంకటయ్య, మండల నాయకులు ఆశన్న, సిహెచ్ వెంకటయ్య, బాల గౌడ్, కాజా హుస్సేన్, నిరంజన్, నరసింహ, రామకృష్ణ, నవీన్, రఘు, రాము, బాదై ఉషన్, అహ్మద్, చంద్రయ్య, రాముడు, తిరుపతయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు





# బీజేపీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### - వికారాబాద్‌లో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

**ప్రజావాయిస్/వికారాబాద్:**

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్, సేవా సంకల్ప్ అభియాన్ కన్వీనర్ వివేకానంద రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 103 మంది రక్తదానం చేశారు. వడ్ల నందు స్వయంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు శివరాజ్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, యువమోర్చా అధ్యక్షులు చరణ్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ లు అనిల్ యాదవ్,స్రవంతి శ్యామ్ రెడ్డి ,లావణ్య సురేందర్ బాబు,పాండుగౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి ,ధారూర్ మండలం బీజేపీ అధ్యక్షులు రాజ్ నాయక్ ,ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి ,పట్టణ అధ్యక్షురాలు యాష్కీ శిరీష,యువ మొరాచా నాయకులు సాయి,హర్ష,అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ విమోచనం

**ప్రజా వాయిస్, కోరుట్ల:**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 6వ వార్డు (ఏకిన్‌పూర్), అలాగే కోరుట్ల పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావు, పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన నుంచి సర్దార్ పటేల్ 'ఆపరేషన్ పోలో' ద్వారా తెలంగాణకు విముక్తి కల్పించారని, అమరవీరుల త్యాగఫలమే ఈ రోజని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సుదవేని మహేష్, మాడవేణి నరేష్, ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందె నవీన్, మైదం సత్యనారాయణ, గోనెల రాజశేఖర్, నెమూరి విజయ్, ప్రేమ్ సాగర్, దమ్మ సంతోష్, దామ శ్రావణ్, తైదాల ప్రశాంత్, వాసం లోకేష్, కొండా నవీన్, కొక్కుల బలరామ్, అల్లే రాజేందర్, చిరుమల్ల ధనుంజయ్, సడిగే మహేష్ పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

### ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించాలి
### శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం
### దేవాలయ కమిటీ అధ్యక్షులు వీరమనేని రవీందర్ రావు

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి**

హనుమకొండ హంటర్ రోడ్డు లోని విశాల్ మార్ట్ వెనకాల గల శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 4 వ రోజు ఆలయ అర్చకులు గణపతికి విశిష్ట పూజా కార్యక్రమాలు గురువారం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు వీరమనేని రవీందర్ రావు తెలిపారు. అనంతరం ఆలయ సెక్రటరీ మార్నేని రామారావు మాట్లాడుతూ కాలనీ వాసుల సహాయ సహకారాలతో ఆలయాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామని, ప్రతి సంవత్సరం లాగే ప్రతీ రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, హిందూ సాంప్రదాయ పద్ధతిలో అన్ని రకాల పండుగలను ఆలయంలో జరుపుకుంటామని కాలనీవాసుల ఐక్యతతో ఆలయ అభివృద్ధికి ముందు ముందుకు కొనసాగుతామని తెలిపారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నిరంజన్ రావు ప్రధాన కార్యదర్శి మార్నేని రామారావు,కోశాధికారి తక్కల్లపల్లి సంపత్ రావు, కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య

### - ఏమి మేరకు ప్రకటన విడుదల చేసిన వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత

**ప్రజా వాయిస్,సంగారెడ్డి :**

మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్యను తెలంగాణ రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా మాసన్న గారి బాలయ్యనీ నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు పుష్పగుచ్ఛ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాపు మల్ శెట్టి, సంగారెడ్డి నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సిరోజోద్దీన్, నారాయణఖేడ్ నియోజకవర్గం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాణిక్యం ముదిరాజ్, మోహన్ నాయక్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**ప్రజా వాయిస్ దౌల్తాబాద్,**

విశ్వకర్మ జయంతి వేడుకలను దౌల్తాబాద్, రాయపోల్ మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మలు తరతరాలుగా తమ సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శిల్పకళ, వడ్రంగి, కమ్మరి, స్వర్ణకార తదితర చేతివృత్తుల్లో తమ నైపుణ్యంతో సమాజానికి సేవలందిస్తున్న విశ్వకర్మల ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు బాల చారి, శివకుమార్, రాములు, యాదగిరి, బ్రహ్మచారి, చంద్రశేఖర్, రాజా చారి, వెంకటేశం, చింటూ, సంతోష్, చంద్రం, శ్రీరాములు, కృష్ణ, బిక్షపతి, రమేష్, బ్రహ్మచారి, సంతోష్ చారి, సుదర్శన్ చారి, బాల్ చారి, నరసింహ చారి, రాజు చారి తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యి రోజుల ప్రజా పాలనలో హామీల అమలుపై వివరణ

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**

కొమరం భీం ఆసిఫాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. టిపిసిసి స్పోక్స్‌పర్సన్ ఏబీ శ్రీనివాస్, పి ఎ సి సభ్యుడు ఆదిలాబాద్ అశ్విన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నికల హామీల అమలు, రైతులు, మహిళలు, యువత, పేదలు, ఉద్యోగాల రంగంలో చేపట్టిన చర్యలను నాయకులు వివరించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగ నియామకాలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షురాలు అత్రం సుగుణ, ఏఎంసీ చైర్మన్ మంగ, డిసిసి వైస్ ప్రెసిడెంట్ తారీక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైరాగడ్ మారుతి పటేల్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రాపర్తి మురళి, టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, అసెంబ్లీ కోఆర్డినేటర్ సాయి, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడు, బాలు అబ్బో, పింటూ, కాంగ్రెస్ నాయకులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విమోచన దినోత్సవం జాతీయ సమైక్యతకు ప్రతీక..

### - బిజెపి మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు

**అడ్డగూడూరు/ప్రజా వాయిస్:**

తెలంగాణ విమోచన దినోత్సవం కేవలం ఒక చరిత్ర, ఒక తేదీ కాదని.. అది ప్రజల పోరాటం, త్యాగం, జాతీయ సమైక్యతకు ప్రతీకని బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు అన్నారు. గురువారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని, నిజాం పాలన, రజకారుల అరాచకాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయాత్మక నాయకత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం అయిందని అన్నారు. ఈ చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలు వేసి వృద్ధులకు, పీ హెచ్ సీలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కూరాకుల అరుణ, జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు తోట సరస్వతి, దేశబోయిన నాగరాజు, కోశాధికారి మరాటి కుమారస్వామి, ఎస్సీ మోర్చా నాయకులు చింత శంకర్, బూత్ అధ్యక్షులు నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట ప్రభుత్వ ఐటీఐలో ఘనంగా స్నాతకోత్సవం

**సాంకేతిక నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ఐటీఐ ప్రిన్సిపాల్ బి. హరికృష్ణ**

**శామీర్ పేట / ప్రజా వాయిస్ :**షామీర్‌పేట ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ముఖ్య అతిథులు అందజేశారు. ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రీస్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకొని, అందుబాటులో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐటీఐల ద్వారా అందించే సాంకేతిక శిక్షణ యువతకు ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను పొందేందుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పారిశ్రామిక రంగ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఉపాధి మరియు శిక్షణ శాఖ తెలంగాణ, హైదరాబాద్ ఉప సంచాలకులు పి. నరసయ్య, సహాయ సంచాలకులు కె.వి. చంద్రశేఖర్, ప్రాంతీయ ఉప సంచాలకులు (అప్పీల్) బి. సీతారాములు, ఎస్సీ అభివృద్ధి అధికారి, టీజీఓల అధ్యక్షులు జి. వినోద్ కుమార్, డీఆర్డీఓ ఎం. శంభశివరావు, టీజీఓ కార్యదర్శి ఎ. కురుమూర్తి, శిక్షణాధికారి టి. సాయిబాబా తదితరులు హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ ఐటీఐ శామీర్ పేట శిక్షణాధికారి డి. రవీందర్, సూపరింటెండెంట్ ఎం. వెంకట రాజు, సీనియర్ అసిస్టెంట్ ఎస్. షిర్లీ, సహాయ శిక్షణాధికారి బి. విజయలక్ష్మి, డేటా ఎంట్రీ ఆపరేటర్లు డి. మౌనిక, డి. పవిత్ర, సహాయ శిక్షణాధికారి (ఔట్సోర్సింగ్) బి. సరళ, కార్యాలయ సహాయకులు డి. నవీన్ పాల్గొన్నారు.ఏటీసీ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ డి. రాజా బాబు, ట్రైనర్లు ఎల్. కుమార్, వి. గణేష్, ఈ. తనూజ పాల్గొన్నారు. ఐటీఐ ప్రిన్సిపాల్ బి. హరికృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆరు బహుళజాతి కంపెనీల ప్రతినిధులు హాజరై విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.





# మున్సిపాల్టీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**- జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్‌పర్సన్ తిరుమల వసంత**

**ప్రజా వాయిస్, కోరుట్ల:**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ టి. అరుణ్ కుమార్, వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామ్ పాలన నుండి పరివర్తన చెందిన చారిత్రక రోజు 17 సెప్టెంబర్

**ప్రజా పాలనలో పారదర్శకత, స్వేచ్ఛ, సామాజిక న్యాయం**

**ఘనంగా కామారెడ్డి ప్రజా పాలన దినోత్సవం**

**ముఖ్య అతిథిగా నేరెళ్ల శారద**

**ప్రజా వాయిస్ కామారెడ్డి/**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కలెక్టరేట్‌కు చేరుకున్న ముఖ్య అతిథి నేరెళ్ల శారదకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది నుంచి ఆమె గౌరవ వందనం స్వీకరించారు.ముఖ్య అతిథి నేరెళ్ల శారద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అధికారులు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా వివిధ కళారూపాలను ప్రదర్శించారు. దేశభక్తి గీతాలు, తెలంగాణ జానపద నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. కళాకారుల ప్రదర్శనలను ముఖ్య అతిథి, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఆసక్తిగా తిలకించి అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీమతి నేరెళ్ల శారద మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని పేర్కొన్నారు. నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రజా పాలనలో పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని ముఖ్య అతిథి వివరించారు. జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగాతెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**.ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

**ప్రజా వాయిస్,మహబూబాబాద్**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అధికారిక వేడుకల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను స్మరించుకుంటూ నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని, ప్రజా పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ నిబద్ధతను ప్రస్తావించారు.ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు.ఈ అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా ఎస్పీ శబరీష్ , జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల చరిత్రను యువత తెలుసుకోవాలి

**తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో బీజేపీ నేత శేఖర్ ముదిరాజ్**

**ప్రజా వాయిస్// రాజేంద్రనగర్:**
తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు,మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కిస్మత్‌పూర్ డివిజన్‌లోని వివేకానంద కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం నాటి కాలంలో పోరాడిన యోధుల త్యాగాలను భావితరాలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛ,ప్రజాస్వామ్యం కోసం జరిగిన పోరాటాల చరిత్రను యువత అధ్యయనం చేయాలని సూచించారు. గత పోరాటాల నుంచి స్ఫూర్తి పొంది సమాజంలో ఐక్యత,దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.చరిత్రను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా,నాటి పోరాటాల వెనుక ఉన్న త్యాగాలను యువతకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు.ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంతో పాటు దేశ అభివృద్ధిలో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు అన్నపురెడ్డి భీమార్జున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ రెడ్డి,ఎస్.శ్రీనివాస్, వెంకటేష్,నిరుడు పవన్



సాయి,నాగరాజు,ఎస్. స్వామి,గణేష్,సందీప్, ప్రవీణ్,ముఖేష్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# వీపనగండ్లలో సర్ పబ్లిక్ హియరింగ్

**ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకోవాలి**

**తహసిల్దార్ ఎండి ఖాజా మైనుద్దీన్**

**ప్రజా వాయిస్.. వీపనగండ్ల**
వీపనగండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా పోలింగ్ బూత్‌ల వారీగా పబ్లిక్ హియరింగ్ నిర్వహించనున్నారు. 168, 169 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన హియరింగ్ అనంతరం గురువారం 170, 171 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన పబ్లిక్ హియరింగ్ నిర్వహించనున్నారు.ఈ హియరింగ్‌కు సంబంధిత అధికారులు హాజరై ఓటర్ల అభ్యంతరాలు, సమస్యలను పరిశీలించనున్నారు.నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా హాజరై, నోటీసులో పేర్కొన్న ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకదాన్ని వెంట తీసుకురావాలని తహసీల్దార్ ఎం.డి. ఖాజా మైనుద్దీన్ సూచించారు.ఓటుకు సంబంధించిన అభ్యంతరాలు లేదా సమస్యలను సంబంధిత బి ఎల్ ఓ ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, తమ ఓటు హక్కును కాపాడుకునే అవకాశం ఉందని తెలిపారు.నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ మీసాల పార్వతి, ఆర్ఐ, గ్రామ పాలన అధికారి, అంగన్వాడి ఉపాధ్యాయులు సుగుణ బాయ్, సువర్ణ, ఎల్లమ్మ, కావలి మహేష్, గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

# కాలనీకి కవచం – సీసీ కెమెరాల నిఘా

**భద్రతకు ప్రాధాన్యం రూ.3 లక్షల సహకారం అందించాం**

**2019 నుంచి అభివృద్ధి కార్యక్రమాలు ఉపేంద్రనాథ్ రెడ్డి**

**ప్రజా వాయిస్// రాజేంద్రనగర్:**
కాలనీ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని శ్రీ వేంకటేశ్వర కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. దొంగతనాలు, ఇతర అవాంఛనీయ ఘటనలను అరికట్టడంతో పాటు కాలనీలో ఎప్పటికప్పుడు నిఘా ఉండేలా సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అసోసియేషన్ తరపున రూ.3 లక్షల మొత్తాన్ని నార్సింగి సీఐ డి. విష్ణువర్ధన్ రెడ్డి,సెక్టార్ ఎస్ఐ శ్రీశైలంకు అందించినట్లు ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కాలనీలో భద్రతను మరింత పటిష్టం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.2019 నుంచి కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గతంలో మౌలిక వసతుల కొరతతో ఉన్న కాలనీలో ప్రస్తుతం డ్రైనేజీ,రోడ్లు, తాగునీరు వంటి సదుపాయాల కల్పనకు కృషి చేశామని చెప్పారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అసోసియేషన్ తరపున నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.కాలనీ అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యమయ్యేది కాదని,సభ్యులు,ప్రజలు, అధికారులు అందించిన సహకారంతోనే పలు సమస్యలను పరిష్కరించగలిగామని ఉపేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఇకపై కూడా ప్రజల సంక్షేమం,భద్రత, మౌలిక వసతుల మెరుగుదల కోసం అసోసియేషన్ తరపున మరింత చురుగ్గా పనిచేస్తామని తెలిపారు.





## కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్‌లో గుర్తింపు

**- రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా అరెల్లి కిరణ్ గౌడ్**

**ప్రజా వాయిస్ మంథని**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో అరెల్లి కిరణ్ గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. అనంతరం అరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. తాను గతంలో కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పనిచేసే అవకాశం కల్పించారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించి తనపై నమ్మకం ఉంచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఒక్కతాటిపై అన్ని శాఖల అధికారులు..

**- మోమిన్‌పేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం**

**జాతీయజెండా ఆవిష్కరించిన ఎంపిడిఓ సృజన సాహిత్య**

**ప్రజావాయిస్/మోమిన్‌పేట్:**

వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల కేంద్రంలో ప్రజా పాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సృజన సాహిత్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట్ మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణతో మండల కేంద్రంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.




## బెల్లంపల్లిలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు చేసిన కొయ్యల ఏమాజి**

**ప్రజా వాయిస్.బెల్లంపల్లి/మంచిర్యాల**

విశ్వ విఖ్యాత, ప్రపంచ నాయకుడు, భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ 76 వ జన్మదినోత్సవ వేడుకలు ఈ రోజు బెల్లంపల్లిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీ ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు , సిబ్బంది, బిజెపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారని ఏమాజి తెలిపారు. విద్యార్థులకు కొయ్యల ఏమాజి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ నరేంద్ర మోడీ లాంటి నాయకుడు ఈ దేశానికి ప్రధానమంత్రి కావడం దేశ ప్రజల అదృష్ట అన్నారు. ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. మోడీ వల్లనే ప్రపంచంలో దేశ ప్రతిష్ట పెరిగిందని తెలిపారు. ఇలాంటి దూర దృష్టి ఉన్న నాయకుడు ప్రపంచంలోనే లేడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్ట్రెస్ భాగ్యలక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు గోవర్ధన్, ఆకుల శంకర్, యుగంధర్, శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్, నర్సింగ్, శ్రీనివాస్, గణేష్, మోహన్, రమేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసీసాంస్కృతి-సంప్రదాయలే ఆదివాసీలకు గౌరవం

**.ఆదివాసీదొరపటేళ్ళుతుడుందెబ్బఆదివాసీ ఉద్యోగ సంఘాలు**

**ఘనంగా పెద్దల(కొత్తల)పండుగ**

**ప్రజా వాయిస్ కొత్తగూడ**

ఆదివాసులకు సంస్కృతి సంప్రదాయాల తోనే గౌరవం ఉంటుందని సాంస్కృతి సంప్రదాయలు కనుమరుగు అయితే జాతి మనుగడ ఉండదని ఆదివాసీలు కను మారుగు అయిపోతారని ఆదివాసీ దొర పటేళ్ళు, తుడుందెబ్బ, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు అన్నారు. కొత్తగూడ మండలం గాంధీనగర్ లో ఉన్న సమ్మక్క సారాలమ్మ తల్లీ ప్రాంగణం లో ఘనంగా కొత్తల(పెద్దల)పండుగను గాంధీనగర్ కొత్తగూడ బూరు గుంపు దొర పటేళ్ళు తుడుందెబ్బ ఆదివాసీ ఉద్యోగులు ఘనంగా నిర్వహించరు ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు పండుగలలో భాగంగా ఉత్తరకార్తి మొదటి పాదంలో జరిగే కొత్తల (పెద్దల) పండుగను నిర్వహించిన ఆదివాసీలు ముందుగా కొత్తగూడ గాంధీనగర్ బొడ్రాయి దగ్గర కుమ్రం భీం విగ్రహం దగ్గర పాలకాయ కొట్టి శ్రీ సమ్మక్క సారాలమ్మ తల్లీ గుడి ప్రాంగణంలో ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించి వెన్ను కట్టి వారి పూర్వికులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ పూర్వం నుండి ఆదివాసీలు తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తూ ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఆదివాసీల సాంస్కృతి సంప్రదాయలను నేటికీ కొనసాగిస్తున్నారు ప్రస్తుతం ఇతర మతాల సాంస్కృతి ఆదివాసీల పై పడినప్పటికి నేటికీ ఆదివాసీలు వారి ఇలావేల్పులను మొక్కుతూ కాపాడుకుంటున్నారు భవిష్యత్తు యువతీ యువకులు కాపాడుకోవాలని ఆదివాసులు ఐకమత్యంగా ఉండాలని అన్నారు కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు మల్లెల రాము కుంజ నర్సింగ రావు పూనేం సందీప్



కుమార్ మల్లెల సారయ్య ఈసం రంగ రావు ఆదివాసీ దొర పటేళ్ళు మల్లెల బాబు సిద్దబోయిన భద్రయ్య అలెం గణేష్ మల్లెల నర్సయ్య కంగాల రవి వజ్జ బాలరాజు గుమ్మడి సమ్మయ్య ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు గుమ్మడి లక్ష్మి నారాయణ చుంచ సారయ్య దొర వాసం కిషేశీదర్ అలెం సాంబయ్య ఏంపల్లి సమ్మయ్య బంగారి నాగేశ్వర్ రావు మల్లెల శ్రీను ఆదివాసీ శివ సత్తులు ఏంపల్లి సరజన తదితరులు పాల్గొన్నారు

## గిరిజన రిజర్వేషన్ల పెంపు ఘనత కేసీఆర్‌దే

**బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి**

**కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**ప్రజా వాయిస్,కొత్తగూడ**

గిరిజనులకు రిజర్వేషన్లను పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ బాబుతో కలిసి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని నాగజ్యోతి పేర్కొన్నారు. గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2022 సెప్టెంబర్ 30న ఈ పెంపు అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వ పత్రాల్లోనూ నమోదైంది. గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆమె అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా సదుపాయాల విస్తరణ, సాగుకు ప్రోత్సాహం వంటి చర్యలకు అప్పటి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను గిరిజన సమాజం గుర్తు చేసుకుంటోందని నాగజ్యోతి అన్నారు. రిజర్వేషన్ల పెంపు నిర్ణయం వల్ల గిరిజన యువతకు విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు పెరిగాయని తెలిపారు.

**కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

సమావేశం అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బడే నాగజ్యోతి కొత్తగూడ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ తమ అభిమానం, మద్దతును వ్యక్తం చేశారు. గిరిజనుల సంక్షేమానికి సంబంధించి గతంలో తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించడంతో పాటు, గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ శ్రేణులకు నాగజ్యోతి సూచించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, యువతకు విద్యా--ఉద్యోగ అవకాశాలు, తండాల్లో మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై బీఆర్ఎస్ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కలపల్లి రవీందర్రావు, కాసర్ల సాంబయ్య, తక్కలపల్లి దేవేందర్రావు, కున్సోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



## ప్రలోభాలకు లొంగకుండా హక్కులను కాపాడుకోవాలి

**- సింగరేణిలో ఏకపక్ష ఆధిపత్యానికి స్వస్తి పలకాలి**

**- సీఐటీయూ**

**ప్రజా వాయిస్ గోదావరిఖని**

సింగరేణి బొగ్గు గని కార్మికులు ఎవరి ప్రలోభాలకు లొంగకుండా, తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ చైతన్యవంతంగా నిర్ణయం తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రామగుండం-2 ఏరియాలోని వకీల్ పల్లి మైన్ వద్ద కార్మికులతో ఆయన మాట్లాడారు. ?ఈ సందర్భంగా కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కొన్ని సంఘాలు కార్మికుల ఓట్లను ఆకర్షించేందుకు మద్యం, విందులు, డబ్బు వంటి తాత్కాలిక ప్రలోభాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఎన్నికలు రాకముందుకే ఇప్పటి నుండే కార్మికులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం ఆశపడితే దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న హక్కులను తాకట్టు పెట్టినట్లవుతుందని హెచ్చరించారు. ?దశాబ్దాలుగా ఒకే గుర్తింపు పొందిన యూనియన్ నిరంతరం అధికారంలో ఉండటం వల్ల ఏకపక్ష ఆధిపత్యం పెరిగి, కార్మికుల ప్రయోజనాలకు నష్టం జరుగుతోందన్నారు. యాజమాన్యంతో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటూ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలకు ఎవరూ మద్దతు ఇవ్వకూడదని కోరారు. కార్మికుల శ్రమను దోచుకునే విధానాలకు వ్యతిరేకంగా గళమెత్తాల్సిన సంఘాలే యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. యువ కార్మికులే మార్పుకు నాంది పలకాలని, సింగరేణిలో నూతనంగా చేరిన యువ కార్మికులు సంస్థ చరిత్రను, కార్మిక సంఘాల పోరాటాలను, నైతిక విలువలను తెలుసుకోవాలని సూచించారు. ఎవరికీ భయపడకుండా, స్వేచ్ఛగా ఆలోచించి హక్కుల కోసం పోరాడే సంఘానికి అండగా



నిలవాలన్నారు. వేతనాలు, అలవెన్సులు, మెరుగైన వైద్యం, భద్రతా హక్కుల సాధనతో పాటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడే సంఘాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ తిరుపతి, బ్రాంచ్ నాయకులు శివకుమార్, రాజేందర్, నరేష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో యువ కార్మికులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డుకాదు/భార్గవ్ నిరూపించాడు

**వైద్య విద్య కలకు దాతల చేయూత**

**రూ.25 వేల ఆర్థిక సాయం**

**ప్రజా వాయిస్ - రాజేంద్రనగర్:**

పరిస్థితులు అనుకూలించకపోయినా లక్ష్యాన్ని మాత్రం వదులుకోలేదు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే నీట్‌లో ప్రతిభ కనబరిచి వైద్య విద్యలో ప్రవేశం పొందిన మణికొండ విద్యార్థి భార్గవ్ అశోక్‌కుమార్‌కు పలువురు దాతలు అండగా నిలుస్తున్నారు. తాజాగా పద్మోజీరావు రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. భార్గవ్‌కు నిర్మల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు లభించింది. వైద్య విద్యలో చేరే అవకాశం దక్కినా,కుటుంబ ఆర్థిక పరిస్థితులు అతడి ముందున్న మరో సవాలుగా మారాయి. కళాశాలలో చదువుకు సంబంధించిన వివిధ రుసుములు, అవసరమైన సామగ్రి,ఇతర ఖర్చులకు డబ్బు అవసరం కావడంతో కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. విద్యార్థి పరిస్థితిని తెలుసుకున్న మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి ముందుగా తనవంతు సహకారం అందించారు. అనంతరం భార్గవ్ చదువు ఆగిపోకూడదన్న ఉద్దేశంతో తన మిత్రుడు పద్మోజీరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన పద్మోజీరావు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..ప్రతిభ ఉన్న విద్యార్థులు ఆర్థిక కారణాలతో ఉన్నత విద్యకు దూరం కాకుండా సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. భార్గవ్ తన ప్రతిభతో సాధించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తన వైద్య విద్యకు సహకరిస్తున్న దాతలకు భార్గవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ,నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్,ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




**గణేశ్ నిమజ్జనం: హైదరాబాద్‌లో పోలీసుల కవాతు..**

## రంగంలోకి ఆర్ఏఎఫ్

హైదరాబాద్‌లో

గణేశ్ ఉత్సవాలు, సెప్టెంబర్ 25న జరగనున్న విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో నగర పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి గురువారం నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతిభద్రతలను కాపాడటం, మత సామరస్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కవాతు చేపట్టారు. గోల్కొండ జోన్ డీసీపీ జె. రాఘవేందర్ రెడ్డి నేతృత్వంలో ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. గోషామహల్, బేగంబజార్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ కవాతు నిర్వహించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నుంచి మొదలైన ఈ ఫ్లాగ్ మార్చ్.. పటేల్ నగర్, దారుస్సలాం, ఘోడే కీ ఖబర్, జుమ్మేరాత్ బజార్ టీ-జంక్షన్ మీదుగా సాగింది. స్థానిక పోలీసులతో పాటు ఆర్ఏఎఫ్ సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. పండుగ సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలకు భరోసా కల్పించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు, ఊరేగింపులో పాల్గొనేవారు పోలీసుల నిబంధనలు, సూచనలను కచ్చితంగా పాటించాలని గోషామహల్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రవణ్ కుమార్ తెలిపారు. పోలీసులు సూచించిన మార్గాల్లో, నిర్దేశిత సమయంలోనే ఊరేగింపులు జరపాలని, ట్రాఫిక్‌కు లేదా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దని స్పష్టం చేశారు. గణేశ్ నిమజ్జనం రోజున హైదరాబాద్ వ్యాప్తంగా సుమారు 20,000 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు కోసం మోహరించనున్నారు. ఇటీవల పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, జీహెచ్ఎంసీ, ఇతర శాఖల అధికారులతో కలిసి బాలాపూర్ నుంచి ట్యాంక్ బండ్ వరకు 19 కిలోమీటర్ల నిమజ్జన మార్గాన్ని తనిఖీ చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## పెరియార్ రామస్వామి జయంతి, భయ్యాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో పెరియార్ రామస్వామి 147వ జయంతి, భయ్యాసాహెబ్ అంబేద్కర్‌గా పిలువబడే యశ్వంత్ భీమరావు అంబేద్కర్ 49వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్ మాట్లాడుతూ.. కుల వివక్ష, అసమానతలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పెరియార్ చేసిన పోరాటాలను, యశ్వంత్ అంబేద్కర్ సామాజిక, రాజకీయ, బౌద్ధ ఉద్యమ సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో దుర్గం దుర్గాజీ, దుర్గం శ్యామ్‌రావు, శ్యామ్‌రావు లహుజి దుర్గే, బౌద్ధ ఉపాసకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రదాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా షాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో బిజెపి నాయకులు రోగులకు పండ్ల పంపిణీ

**(ప్రజా వాయిస్ షాబాద్)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దూరి మానయ్య ఆధ్వర్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మానయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాల ఆనందంగా ఉందన్నారు. రోగులకు పండ్లు పంపిణీ చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవడంతో పాటు, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కూతురు మహేందర్, లంబడి రాము,దాదే మహేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రకుంటలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు

**ప్రజా వాయిస్,ఇల్లంతకుంట ( సెప్టెంబర్ 17):**

మానకొండూర్ నియోజకవర్గా ఇల్లంతకుంట మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను గురువారం స్థానిక ఎస్సై ఉపేంద్ర చారి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యం. రాజు పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా అవసరమైన ఏర్పాట్లపై వారు అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిమజ్జనం కోసం క్రేన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నిమజ్జన మార్గంలో వీధి దీపాల ఏర్పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచేలా పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు యువజన సంఘాలు, భక్తులు సహకరించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ ఇల్లంతకుంట గ్రామ (వి పి ఓ) రాజయ్య ,వార్డు సభ్యులు యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్, అంతటి శ్రీకాంత్, కూనబోయిన రఘు, ప్యాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు దాసరి శివ, నాయకులు కొట్టే వెంకన్న, విద్యుత్ సిబ్బంది తిరుపతి, సంజీవ్ రెడ్డి,యువజన సంఘాల నాయకులు కునబోయిన సుధాకర్, ఒగ్గు మధు, నమ్ము, యాస నిఖిల్, గోల్కొండ నాగరాజు, నార్ల సాయి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## త్యాగధనుల స్పూర్తితో తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలి

### పతాకావిష్కరణలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**ప్రజా వాయిస్, తిమ్మాపూర్ (సెప్టెంబర్ 17):**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన త్యాగధనుల స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. వారి త్యాగాలను వృథా కానివ్వకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, పార్టీ నాయకులు దావు సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, మర్రి ఓదెలు యాదవ్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం గౌడ్,రేవెల్లి రాజలింగం, సాయిరి దేవయ్య, మేడి అంజయ్య, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, అట్ల అనిల్, రెడ్డిగారి రాజు, రావుల కృష్ణ, తాళ్లపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న అజ్మీరా శ్యామ్ నాయక్

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**



ఆసిఫాబాద్ నియోజకవర్గం గుండి గ్రామంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించిన విశ్వకర్మ పథక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆలయ పూజారి రానున్న ఎన్నికల్లో అజ్మీరా శ్యామ్ నాయక్ విజయం సాధించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఏఎంసీ చైర్మన్ మంగ, మండల అధ్యక్షుడు రాపర్తి మురళి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విశ్వనాథ్, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ దత్తు, మల్లేష్, భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### ఘనంగా ఆదిలాబాద్ ప్రజా పాలన దినోత్సవం
### ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడ్వైజర్ షబ్బీర్

**ప్రజావాయిస్ ఆదిలాబాద్/**



ప్రజా పాలన దినోత్సవంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందజేస్తున్నామని షబ్బీర్ అలీ తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో పేదలు బడుగు వర్గాలు రైతులు మహిళలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని అధిక నిధులు కేటాయిస్తున్నామన్నారు.ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్‌లోని గాయత్రీ గార్డెన్స్‌లో నిర్వహించిన వివిధ సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా 2వ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు/చెక్కులను అందజేశారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు కళ్లద్దాలను అందజేశారు.ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందించడంతో పాటు విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రజలకి వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, బిజెపి శాసనసభ పక్ష నేత పాయల్ శంకర్ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా , ఎస్పీ అఖిల్ మహాజన్ , మున్సిపల్ చైర్మన్ అనూష , గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య , ఆత్మ చైర్మన్ సంతోష్ రావు , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ , అదనపు కలెక్టర్లు చిత్రు , రాజేశ్వర్ , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

### సుపరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం
### కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్

**జూలూరుపాడు, ప్రజా వాయిస్:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకూరి రమేష్ పార్టీ శ్రేణులతో కలసి గురువారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు, దేశ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు సుపరిపాలన చేస్తున్నారని పేర్కొన్నారు. భారత దేశ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. ఉచితంగా బియ్యం, ఎరువుల సబ్సిడీ, పీఎం కిసాన్, ఉజ్వల ఉచిత గ్యాస్, సిసి రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాల్స్, స్మశానవాటికలు, ప్రధాన మంత్రి సడక్ యోజన లింక్ రోడ్లు, ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్, రైతు వేదిక భవనాలు, రెండు లక్షల బీమా, జన్ ధన్ యోజన, పక్కా గృహాలు, స్కూల్ బిల్డింగులు, అంగన్వాడీ భవనాలు, ముద్ర లోన్స్, నేషనల్ హైవేలు, రైల్వే లైన్లు, రైల్వే స్టేషన్ ల అభివృద్ధి లాంటి ఎన్నో పథకాలను బిజెపి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చినా మన రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవట్లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని రమేష్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, మండల అధ్యక్షులు భూక్య రమేష్, సిరిపురపు ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, కార్యదర్శి ధారావత్ బాలకిషన్ కిసాన్ తోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఓటరు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, సవరణలు వెంటనే తెలియజేయాలి

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓటరు ముసాయిదా జాబితాను ప్రదర్శించినట్లు ఎన్నికల అధికారి/ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలియజేసింది. జాబితాపై ఏవైనా అభ్యంతరాలు, సవరణలు, మార్పులు ఉంటే ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి/ముఖ్య కార్యనిర్వహణ అధికారికి సమర్పించాలని సూచించింది. అభ్యంతరాలు, సవరణలను పరిశీలించిన అనంతరం సవరించిన ఓటరు జాబితాను 19వ తేదీన ప్రదర్శిస్తారు.



## జిల్లా అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్

**ప్రజా వాయిస్, కాగజ్‌నగర్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హర్ష చౌదరి గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు పూల మొక్కను అందజేశారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజలతో మమేకమై, నిబంధనలకు లోబడి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు.